Veṅkamāmba, Tarikoṇḍa

Rājayōgasāramu

(S. l.), 1893

Record no. 684

వెంకమాంబ, తరికొండ

రాజయోగసారము

(S. l.), 1893

Record no. 684

Bibliographic Record Target

వెంకమాంబ, తరికొండ, 19th Cent.

రాజయోగసారము / తరికొండ వెంగమాంబచే ద్విపదకావ్యముగా రచియింపఁబడినది.- (S.I.) : వం. కృష్ణస్వామిశెట్టి, 1893.

64 p. ;15 cm.

Record no. 684

Veṅkamāmba, Tarikoṇḍa, 19th Cent.

Rājayōgasāramu / Tarikoṇḍa Veṅgamāmbacē dvipadakāvyamugā raciyimpam̐baḍinadi.- (S.I.) : Vaṃ. Kṛṣṇasvāmiśeṭṭi, 1893.

64 p. ;15 cm.

Record no. 684

శ్రీరామ॥

[illegible]

వల్లభేశ

[illegible]

29-2-

శ్రీరస్తు.

రాజయోగసారము.

శ్రీమద్భాగవతతృతీయస్కంధమునందుండు
కపిలదేవహూతిసంవాదంబుననుసరించి
వీరనృసింహావరప్రసాదియగు
తరికొండ వెంకమాంబచే ద్విపదకావ్యముగా
రచియింపఁబడిన
ఈగ్రంథము

వం-కృష్ణస్వామిశెట్టివారి
స్వకీయ
శ్రీరంగవిలాసముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడియె.

౧౮౯౩ సం॥



శ్రీరస్తు.

రాజయోగసారము.

ప్రథమప్రకరణము.

శ్రీగణనాథునాశ్రితపరిపాలు - నాగమసంవేద్యు
నాధారసదను-ననిశంబుగీర్తించియతిభక్తిబెంచి-యనవం
దతరికొండహరినిమహోన్న-భావునిభవ్యవిగ్రహునిభావించి-
పావనమూర్తినిపరమపావనుని-వేదాంతవేద్యునిషణ్
ముఖుని- నాదవినోదినినళినలోచనుని- ఆదినారాయణునని
శంబునాదు-మనములోనరహస్యమార్గమందుంచి॥ ౧౦॥
ఘనతమీరగనుగంగాయమునలకు- నడుమదివ్యంబైననాడీ
కాగ్రమున-నడరిక్రమంబుగానారెంటిమీద-చెలువుమీరినమే
రుశిఖరంబునందు-లలిమీరజ్ఞప్తికళామాత్రుడగుచు-వరుడౌ
చువెలుగుసుబ్రహ్మణ్యగురునిని- చరణరేణుచయంబుసారెసా
రెకును-శిరసావహించినుస్థిరభక్తిబెంచి-పరమరహస్యంబు
భావమందుంచి-రహిమీరసోమేశస్వామినిదలచి॥ ౨౦॥ విహి
తంబుగాముక్తివేగమేబొందు- కోరకువిద్యారణ్యగురునా

శ్రయించి-పరగ బ్రహ్మేంద్రుల బ్రస్తుతిజేసి-ఘనతమీరస్వయం ప్రకాశులదలచి-యనఘాత్ముడగు సచ్చిదానందగురుని-కారణుండగుమల్లికార్జునగురుని - ధీరుడౌనవధూతదేశికోత్తముని-నచలితపరమహంసాఖ్యసద్గురుని-నచలభక్తినిబడబానలగురుని-యలరుసుజ్ఞానయోగానందగురుని ౩౦॥ యిలధన్యులయినజితేంద్రియగురుని- యరలేకమరియాదిగంబరగురుని-కరమర్థితోఁ బరకాయప్రవేశ-గురునిత్యానందగురురాజచంద్రు-డరయనిరంజనుడనుగురుమదిని-గాంచుబోధానందఘనపదాబ్జంబు-లంచితభక్తితో నాత్మయందుంచి- కుదురుగానదియట్టిగురుపరంపరనా-సదమలభక్తితో సన్నుతింతుదును-విహితోక్తినత్యంతవిఖ్యాతినమరు॥౪౦॥ సర్వయోగీంద్రులసమ్మతిగాగ- సర్వలోనీ రాజయోగసారంబు- వలనొప్పద్విపదకావ్యముగారచించి-యలర శ్రీహరికిసమర్పింపదలచి-మున్నుగా నాచందముల్తేటగాగ-విన్నవించెదమీకువిశదంబుగాను-వినరయ్యకవులారవిద్వాంసులార- వినరయ్యమీరెల్లవిమలాత్ములార- ఘనయతిప్రాససంగతులునేనెరుగ-వరుసనాక్షేపింపవలదుసత్కృపను॥౫౦॥ శ్రీకరంబుగశారదసింహబలకరుణ- సీకథాప్రారంభమేర్పరించెదను॥**

* కథాప్రారంభము. *

మహాత్ములారసమ్మతముగావినుడీ మహానెన్నదగుకర్దమప్రజాపతికి- ననుకూలవతియైనయాదేవహూతి ఘనపతివ్రతయైనకామినీమణికి-యనురాగయుక్తుడైయమ్మహాపురుషు- డెనసీపుత్రికలతానింపారగాంచి- తనయులులేకడెందమునచింతించి-యనుపమంబైనఘోరాటవికరిగి॥౬౦ పరమాత్మగూర్చితపంబాచరించె- నరుదుగాపరమాత్ముడామహాత్మువకు-పరగప్రత్యక్షమైపలికెనిట్లనుచు- వరమేమినీకుకావలెననియడుగ-వినికర్దముడుచాలవివరించిపలికె- నినకోటిసంకాశయిందిరాధీశ- పరమాత్మనీవునాపట్టిగావలయు-వరమిదెచాలునేవరమొల్లనింక-ననవుడుపరమాత్ముడావరమిచ్చి-దనరారనంతనంతర్ధానుడయ్యె॥౭౦॥ ఆవేళకర్దమముడరిగివేడుకను-దేవహూతినిగూడిధీరుడైయుండె-పన్నుగానంతటపంకజనాభు-డున్నతుడైదేవహూతిగర్భమున॥

* కపిలుని జననము.

గరిమతో జనియించెకపిలుడనేపేర-కరమర్థితోను

ప్రఖ్యాతి గానుండె-బూనికొన్నాళ్లకుపుణ్యచారిత్రు-డైనక
ర్దమమునిజాత్మజుఁజూచి-నావరపుత్రక నావంశతిలక- నీవు
నాసుతుడవైనిజము గానన్ను॥౮॥ చెన్నలరంగ బ్రసిద్ధి జేసితి
వి- యన్ననాకోరికలన్నిఫలించె- న్యాయంబుదప్పకానంద
ముంపొంద-బోయెదనింకతపోవనంబునకు-ననుచుసమ్మతిజేసి
యాక్షణంబునను-తనవధూమణికితద్వివరంబునెల్ల-యలరా
రదెలిపిననాదేవహూతి- పొలుపొందపతిపదంబులకునువ్రా
లి-మానినియిట్లనెమమతరెట్టింప- నోనాథనినుబాసియొంటి
తరింప॥౯॥ జాలనేనీవెంటచనుదెంతుననిన-నాలలితాంగికి
నతడిట్టులనియె-భామనీవీరీతిబలుకనేమిటికి-నీకుమాఁగుడుధ
మజ్ఞనిపుణుండుగాన- నీకుజీవన్ముక్తినిజముగానొసగు- వన
ములకీవు రావలసినదేమి-వనితయిచ్చటనెనీవ్రతముఫలించు-
ననియొప్పజెప్పియాయతివనుసుతుని - నొనరంగవీడ్కొల్పి
యుచితమార్గమున-వాసిమీరినతపోవనమందుజేరి॥౧౦॥
యీశాకృతినిమదినెన్నుచునుండె- నికడకపిలుడనేకవత్స
రము-లక్కజంబుగతండ్రియాజ్ఞలోనుండి-యావెడసంసా
రమాత్మలోరోసి-మాయావిరహితుడైమానవృత్తినను-కా
ననంబునకేగగాదేవహూతి- యానందనునిజూచియతివయి

ట్లనియె-వరపుత్రమీతండ్రివాక్యంబునేడు- మరచితివేమందు
మానసమందు-నానాథుకదమ్ముడరిగెడువేళ॥౧౧॥ నేను
శోకించగానినుజూపివగవు- నణచికానలకేగెనమ్మహామహు
డు-గుణశాలియనుచుకన్గొనుచునేచింత-నెరుగకయుంటినే
నిన్నాళ్లదనుక-పరగనీవదియైనభావింపలేక- జనకాజ్ఞమర
చివిచ్చలవిడిగాను-ననువిడనాడికానలకేగదగునె- తల్లితం
డ్రులెపరదైవంబులంచు-నెల్లవారెరుగుదురెరుగవానీవు- నీ
వునీమదిలోననీతిభావించి॥౧౨॥ యావలమరుమాటలాడక
నిలువు-మనవినికపిలుండునల్లననవ్వి-తనతల్లినీక్షించితగనిట్టు

—*కపిలుడుతల్లికివిరక్తిమార్గముదెలుపుట. *—

లనియె-నేలమ్మజననినీకీపామరంబు- చాలగానిదివట్టిజాలిచా
లించు-తలిదండ్రులెవ్వరుదనయులెవ్వరును- పుత్రిపుత్రాదు
లుబుద్బుదప్రాయ- మాత్రంబులనుచునీమదినిశ్చయించు-మ
టువలెబుద్బుదాలైనదేహములకిటువలెభ్రాంతులైయెల్ల
మానవులు॥౧౩॥ కాయమస్థిరమనికలకానలేక- పాయక
సంసారబద్ధులైమమత- వదలకగావ్యర్థవాంఛితులగు
చు- మదమత్తులగుచుదుర్మార్గతనొంది- మదిలోననుబ్బి
కామక్రోధలోభ-మదమోహమత్సరాల్ మాటికిబెంచి-సం

పదగలిగితె సామర్థ్యమనుచు-సొంపుమీరినతుచ్ఛసుఖమిచ్చ
యుంచి-కామాంధులైతమగతి గానలేక- భామలవలలోనబ
డిలేవలేక॥౧౭॥తరగనియీషణత్రయవార్ధిలోను-మరిమ
రిమునుగుచుమమతరెట్టింప- నాలుబిడ్డలకనియర్థంబుగూ
ర్చి-కాలంబులూరకేగడుపుచునుండి-యంత్యకాలమువచ్చిన
ప్పుడెయముని-చింతజేయుచుహింసచేకందిగుంది- కూపం
బులోబడికొన్నినాళ్లుండి- పాపాత్ములగుచుబ్రపంచంబునం
దు-పుట్టుచుగిట్టుచుపొరలుచుందురు- యిట్టిపుట్టువుచావు
లెన్నవచ్చు-ననదేవహూతినిజాత్మజుకనియె-వినుమటుమా
రి యీవిశ్వంబునందు-పట్టుగానిరతంబుబహురూపపటిమె-
నిట్టిపిండోత్పత్తియెట్లగుననిన-వినికపిలుండుబల్ వేడుకతోడ
జననికిట్లనియెవిశ్వాసంబుమీర॥ *

* పిండోత్పత్తిఘట్టము. *

వినుమింకతల్లితద్వృత్తాంతమెల్ల - దనరంగనన్నమ
దంబునహెచ్చి-సతిపతులిద్దరుసంతసంబలర- రతిసల్పగాన
నురాగంబుమించి॥౧౮॥నెలవుగాశుక్లశోణితములురెండు
కలసియేకంబుగాగర్భమందుండి-నెళవుగానైదింటనీరుబు
గ్గౌను-పనుపడగట్టియాపదిదినంబులకు-నమరిపదేనింటనంత

మైయుండు-స్తిమితమైనెలకునుశిరసేరుపడును- పరగరెణ్ణె
ల్లకుపదకరంబులును - కరమధికతోకొద్దిగానేరుపడును-
యొనరంగమూణ్ణెల్లకుదరంబుగలుగు-ననబోణినాల్గింటనడు
ముపార్శ్వములు॥౧౯॥ పాదవయవములుపదముగాగలు
గు-పొందుగానారింటబుట్టునేత్రములు- నలరసప్తమమాస
మందుజీవుండు- వెలయగానందె బ్రవేశించియుండు- మరి
యునందష్టమమాసంబురాగ- బరికింపవిజ్ఞానమావహింపు
చును-విలమీదబ్రసవమయ్యెడుపరి యంత-మలమూత్రకర్మం
బులాత్మలోదలచి-కటకటాపాపూర్వకర్మంబువలన-పటు
తరపాపకూపంబునబడితి-పూర్వజన్మంబునబుద్ధిహీనతను-
గర్వించిసత్క్రియల్ గాంచలేనైతి-సద్గురునాశ్రయించగనే
రనైతి-సద్గతినేనువిచారించనైతి- పామరంబునబడిపరభామి
నులను_కామించియన్యాయకలితుండనైతి-బాలబుద్ధులచేత
పాపంబులనక-జాలపెద్దలనుదూషణలుచేసితిని_తనువులస్థి
రమనితలపోయలేక - ధనములార్జించితితథ్యంబటంచు ॥
౨౦॥ పెనుపొందపెండ్లాముబిడ్డలజూచి-మనమునహర్షించి
చిమత్తుడనైతి-గానయీవిధమైనకష్టరూపమున- నేనుజిక్కి-

తినింకనెవ్వరుదికుర- యీమూత్రమలకూపమేనింకగడచి-భూమిపైఁబ్రాలినబుద్ధితెచ్చుకొని- పరమదేశికపదాబ్జములాశ్రయించి-పరమైననిర్మాణపరముజెందెదన-మరచియుండనునాటిమాయలోబడను- మరియిప్పుడీమూత్రమలకూపమేను॥౨౧॥యెప్పుడుదాటెదననియెదురుజూడ- నప్పుడుతొమ్మిదిపదియగునెలను-ధరణిపైపడగనంతటవిష్ణుమాయ-తరుచుగాఁగప్పినతల్లడింపుచును-యావేళబాలుడైయున్నయామరచి-కావునయేడ్చియప్పటికితన్మరచి-మునుపటిజ్ఞానంబుమోసమైమంచ-మునపడితనమలమూత్రాదులందు-పొరలుచుదుర్బలంబుననుండగానె- గురుతుగానటగాలిగుంటయుదవ్వ-కిసరులుకూనలుకినర-సందులున-ముసరులుదగ్గులుముట్టుదోషములు-ననుభవింపుచువృద్ధియైనయోధమర- మనుచాలవచ్చినప్పుడుమత్తుడగుచు- వధిర్లిపెండ్లాడివడసియుసుతుల-వారిబ్రోచుటకుభూవరులనుజేరి- వారలసేవలోవరుసగానుండి-శూరుడైయిదిమంచిశుభముగానెంచి-దీనులవెధబెట్టితిరుగులాడుచును - నానావిధన్యాయనటనలజేరి॥౨౨॥భూరియాశనుదారపుత్రముఖ్యులకుం-తిరిగియీతీరునతెచ్చిచ్చియవధి-గుడుచుచునుండగాకొన్నాళ్లకదియు-గ

డచివృద్ధైతనకాయంబువంగ-వడియెల్లజెడితలవణకమంచమున-బడిలేవనోపకబాధలపడుచు- నాలుబిడ్డలజూచియకటవీరలను-వాలాయముగబ్రోచువారెవ్వరిక- ననిప్రలాపించుచునంత్యకాలంబు- కదిసివచ్చినయపుడుకాలకింకరులు ॥౨౩॥ధట్టించితనుజేరిదండించినిలువ- పట్టుదోచకభీతిపడిచూచుచుండ-గావానిగొంపోయికాలునిచేతి- కావేళనిచ్చినసంతటవాడు_వానిపాపంబులేర్పడవిచారించి- ప్రాణిహింసలబెట్టిపుడమిపైమగుడ-బడవైచునెప్పటిభావంబుగానె-యెడలేదుదేహికిహింసపాట్లరయ-ఘటమాదలంచియకట-డివారలెల్ల-కటకటాపోయెనంచునుదుఃఖమంది॥౨౪॥కానయీజీవునికరినమార్గంబు-కానంగలేరుతక్కరిమాయవలన-తనువులుతామనితలచుచుందురు-తనువులోపలకర్మతతిచిచారింప-నెతుకుబ్రేవులునిండుమాంసంబు-హత్తినయెముకలునధికమౌచీము- మేనసినచర్మంబుమూత్రంబుమలము,నెనసిదేహములోనసహ్యమైయుండు - నటువంటిఘటములందాకాంతజేసి-కుటిలులైతమలోనిగురిగానలేరు॥౨౫॥యనవినియాయింతియాత్మజుకనియె-ననువందనిట్టిమాయా

ప్రపంచంబు నెవ్వరు గల్పించి రెరుగింపు డనిన - నవ్వారిజాక్షి కినతఁ డిట్టులని యె॥ *

** విశ్వోత్పత్తిఘట్టము. **

విలసితమయిన యీవిశ్వమంతయును - గలిగినచందంబు క్రమముగా వినుము - నిత్యుండు నచలుండు నిర్వికారుండు - సత్యుండు సగుణుండు సర్వాత్మకుండు - ననెడి పరబ్రహ్మ యాదికాలమున - ఘనతర మైనిరాకార మైయుండె॥ ౨౭॥ వతని యంశమున నాదియైనట్టిమాయ - వతఁడు గూడి వహించెను యవ్యాకృతసంజ్ఞ - నెలమి నచ్చట గల్గె హేమగర్భుండు - కలకంఠియా హేమగర్భు నియందు, తెగలకనట మహాతత్త్వంబు పుట్టె - నలరంగ గలిగె నహంకారమందు, నది మూడు భాగంబులై వృద్ధిబొందె, ముదిత సత్వరజస్తమోభేదములను - నందు సత్వమున జ్ఞానాత్మ రంబయ్యె - పొందుగా రాజసంబున నుద్భవించె॥ ౨౮॥ యల రారక మేంద్రియములు తామసము - వలన తన్మాత్రంబు వరుసగా గలిగె - నందు శబ్దంబున నభ్రంబు బొడమె, నందు సదాశివు డధినాథుడయ్యె - మరియును స్పర్శతన్మాత్రంబు వలన - గరువలి గలిగె దక్కకనీశ్వరుండు - వలరార నచ్చటి కధికారి యయ్యె - తలకొని యట రూపతన్మాత్రవలన - నొ

నరహుతాశను డుత్పన్నుడయ్యె, ననిశంబు నిట్టి హుతాశనాకృతికి - దెరగొప్ప రుద్రు డధిష్ఠాత యయ్యె - సరవి తోరసమున జలముద్భవిల్లె - హరినాయకుండయ్యె హరిణాయతాక్షి - మరియును గంధతన్మాత్రంబువలన - సముదయంబయ్యె విశ్వంభర యందు - కమలసంభవు డధికర్త యై నిలిచె - ప్రకటితమైన యీ పంచభూతముల - నొకటొకటి రెండుగా నొనర భావించి - యందందనొక్క నిజాంశంబునుంచి - యందందతక్కిన యట్టి యందొకటి॥ ౨౯॥ కలకంఠి నాల్గేసిగా విభాగించి - కలయ పంచిన నవి ఘనత మీరగను - పంచీకృతంబయ్యె పంకేరుహాక్షి - అంచితంబుగ నీవు నది యెట్టులనిన - నాకాశమున నర్థమయ్యె జ్ఞాతృత్వ - మందు దక్కిన యట్టి నాల్గు నంశములు - పవనాగ్ని జలముల నవనియు గూడి - మనసు బుద్ధియు చిత్తమా యహంకృతియు - మొలిచెన వ్యాతూలమున నర్థభాగ॥ ౩౦॥ మలర వ్యానంబయ్యె నటు నిల్చె నాల్గు - నలరి భూస్థలిల వహ్నియుని మిషమాగర్ముల గూడి యుంతకు మూలంబునగుచు - మొనయ ప్రాణాపానములు దానమయ్యె - ముదిత హుతాశనార్థము చక్షువయ్యె - నలువందదక్కిన నాల్గు భూనీర - మరుదంబరముల సమ్మదమున గూడి - అరయ త్వక్ శ్రోత్ర జిహ్వాఘ్రాణముల

నా-గలిగెనీరర్థభాగమురసంబయ్యె- నలినాక్షితక్కీర్తనవా ల్గుభూవహ్ని॥ ౩౧॥ మరుదంబరంబులమచ్చికెగూడి- యా రూపమాశబ్దమాస్పరిశంబు-ఘనతరమైనగంధంబునునయ్యె మొనసియ్యావసుధార్థము పాయువయ్యె- దలిరాకుబోణి నిక్కదకీర్తనవాల్గుల-ధనంజయప్రభంజననభంబులను-పారం బులైకూడియల్పక్రియలకు-నారూఢిహేతువులైనట్టిగుహ్యా హాస్తవాక్పాదంబులనువొందగలిగి- విస్తరిల్లెనుపంచవింశతి క్రమము॥ ❋

❋ పంచవింశతితత్త్వప్రకరణము. ❋

మానినియింకొక్క మార్గంబువినుము-పూనియిట్ల గుపంచభూతంబులకును-బలముసద్యోజాతవామదేవులను, బొలతియఘోరతత్పురుషులీశాను-డనెడుపంచబ్రహ్మలాబ్ర హ్మవిష్ణుడుమరుద్రుడీశ్వరుడొగిసదాశివుడు-పంచకర్తల నంగప్రఖ్యాతులైరి-యుచితమైనమానసాదులునైను-రాణిం పగానుపరాశక్తియయ్యె-ప్రాణాదివాయువుల్పుట్టుగాజూ డ॥ ౩౩॥ నాదిశక్తియనంగనమరెశ్రోత్రేంద్రి- యామలైద య్యెనువిజ్ఞానశక్తి,పరగనీభూమ్యాదిపంచతత్త్వములు-సర వితోజూడనిచ్ఛాశక్తియయ్యె- క్రమముగావాగాదికర్మేం

ద్రియంబు-లమరగానవిక్రియాశక్తియునయ్యె-నన్నియుగూ డిబ్రహ్మాండమైవెలిచె- పొలుపొందగావిరాట్పురుషరూప, ఖ్యాతిగానాజగదాకృతికరయ- పాతాళలోకంబుపదము లుసత్య॥ ౩౪॥ లోకంబుశీర్షంబులోలాక్షిమధ్య- లోకము లెల్లనాలోకింపనాదు-తనువులుగా వెల్గుతరుణీలలామ- యా నువందనిట్టిమహావిగ్రహునకు- గొనకొనిసర్వదిక్కులుశ్రో త్రమరయ,వొనరంగవినుమువాయువుత్వగింద్రియము-తెర గొప్పచక్షురింద్రియముభానుండు-పరగఘ్రాయుగ్మంబుబ్ర హ్మపదంబు-చెలువొందవరుణుండుజిహ్వేంద్రియంబు- నెల తఘ్రాణంబశ్వినీదేవతులను॥ ౩౫॥ వలనొప్పగావహ్నివా గింద్రియంబు- తెలియబాహువులెల్లదేవతాధిపుడు-పరగను పేంద్రుండుపాదేంద్రియంబు- పరికింపగాప్రజాపతియుగు హ్యాంబు-వలనొప్పమృత్యుదేవతయుగుదంబు- కలువపువ్వ లచెలికాడుమనంబు- మతిబ్రహ్మదేవుండుమహానీయచిత్త- మతులితక్షేత్రజ్ఞుడనబడుచుండు- ననుపమాహంకారుడగు రుద్రమూర్తి-దనరజ్ఞాతృత్వమంతఃకరణంబు॥ ౩౬॥ సరవి తోజీవునిచందమీమీద-నెరుగజెప్పెదవినుమేర్పాటుగాను-అ లరారుచున్నఘటాకాశమందు- కలిగినజలములోకనుపించు

నభము - తెరగున సాక్షియందే యున్న బుద్ధి - ప్రతిబింబితంబై న బ్రహ్మమీరీతి - జీవుడన భ్రాంతి చేజిక్కి మించి - సావధానక్రియాశక్తిని గూడి - రూఢిమై తనస్వస్వరూపంబు మరచి - మూఢుడై షడ్వర్గములకులోబడుచు ॥౩౬॥ తులువమైన మానసాదుల చేత చిక్కి - కలుషాత్ముడై తన్నుగానక భ్రమసి - భిన్న భావముల చే బెక్కు - దేహములు - పన్నుగా ధరియించి పరవశత్వమున - స్త్రీపురుషులటంచు దేహభేదముల - వాలాయము గజిక్కి - వాంఛతో దగిలి - వారును వీరును వారు నేమనుచు - భారంబున నుయహాం భావమూహించి - జీవభ్రమముల చే ద్వైతపలుమారు - చావు పుట్టువు గలిగి జడుడాయెనిపుడు ॥౩౭॥ యెప్పుడైనను జీవుడియల్లరోసి - యొప్పగు విజ్ఞానయుక్తిని గూడి తన్నుదా దెలిసిన ధన్యుని జేరి - పన్నుగా నతని చే బ్రహ్మంబు దెలిసి - కామాది శత్రుల ఖండించి వైచి - యామూక సర్వేంద్రియముల జయించి - నిటలభాగంబున నిలిచి శోధించి - ఘటము బయలు చేసి కడగాంచె నేని - యతడె పరబ్రహ్మ మతడె స్వయంభు, వతడె మహావిష్ణువతడె పో శివుడు ॥౩౮॥ అతనికి వేరు లేదను చు బోధింప - నతనికిట్లని పలికె నా దేవహూతి - మలమూత్ర

క్రము మాంసమయమైనట్టి - కలిగిన దుర్గంధకాయంబులందు - నిరవుగా నా బ్రహ్మమే రీతినుండు - నెరిగింపుమని పలుక నెరిగింపదొడగె - యిది సోమనాథవిశ్వేశ్వరు పేర - బదవాక్యభవ్యసుబ్రహ్మణ్యయోగి - చరణాంబుజాతషట్చరణాయమాన - పరిపూర్ణ నిత్యసద్భావనిమగ్న ॥౪౦॥ మానసయగు వెంగమాంబికారచిత - మైనట్టి రాజయోగామృతసార - మందె న్నగా ప్రథమప్రకరణంబు - పొందుగా తరికొండపురి ధాముడైన - వీరనృసింహుండు వెలయగ కొనియె - ధారుణి నాచంద్రతారార్కముగను ॥౪౧॥ *

ప్రథమప్రకరణము - సంపూర్ణము.

శ్రీరస్తు.

రాజయోగసారము.

ద్వితీయప్రకరణము.

శ్రీకరానందవశీకరమైన - ప్రాకటభక్తిని భావమంతయును - వినుముని వత్యంతవిశదంబుగాను - కనుము మునుగంథము

గంధముల్ రెండు-నను పమ పరమాత్ముడంటి రెన్నటికి_ దన
రంగమరియు మేధ్యామేధ్యములను-ప్రతిఫలింపదె చూడభా
నుక రాళి-అతనికి యేమంటె నాచందమునను- యతులితంబు
గనాత్మకంట దేమియును-మతిమంతులకునట్లమలినంబు లేదు
కుటిలత్వరహితమెంకుర-వగాగనిట్టి- ఘటములో చందంబు
క్రమముగా వినుము-విలసిత పంచవింశతితత్త్వములను-నావ్య
తం బైస్థూలమననొప్పియుండు_ కాయంబులోన ప్రకమలం
బులందు-నోయమ్మ యిదియున్నయనికి చెప్పెదను- తొలుత
నాధారమందో యజాతంబు-సలలితమైనరహస్యస్థళమందు
గొనకొని నాల్గు రేకులు పీతవర్ణ- మును వశషస్థలను ముఖ్యాతు
రములు-సనువంద భూముద్రనమరుచుండు-నైనసియచ్చట
నంగంగేశ్వరుడుండు-యల రారవినుదానికావలివిధము_దల
కొని యంగుళద్వయము మీదటను-ధీరతమీర స్వాధిష్ఠానజలజ
మారు రేకులతోడనమరు శ్వేతముగ- నదిబభమయరలా యా
నువర్ణములను-నదిపక్షిముద్రననొయ్యనబరగు- జలజాత
భవుడు నిశ్చలమొప్పనుండు- యల ఘుప్రకాశమైయచ్చటనుం
డి- మొనసియష్టాంగుళములమీదదనరి_యనువంద మణిపూర
కాఖ్యంబు వెలుగు-నెన్న రేకులు పదినీలవర్ణంబు- డాదఫకా

రాంతవర్ణముల్ గలిగి- యనువర్ణములు గలిగియా పీఠము
ద్ర-యొనరంగ విష్ణువందున వెల్గుచుండు-పదియంగుళములకు
పైననాహతము హృదయప్రదేశమందిరముగానుండు- భా
భామవిక ద్వాదశపత్రముల్ గలిగి- హేమవర్ణంబునసింపొం
దునందు-సఖిల వాక్యావళి కాస్పదంబగుచు- కఖగఘజలుచ
ఛాఖ్యఙజఝఞలు-ననువంద గాటఠా యను లింగముద్ర- నన
బోణిరుద్రుడు నాథుడచ్చటికి-నావలమరి ద్వాదశాంగుళము
లను- థావళ్యరుచి విశుద్ధంబు బదాగు-దళము లైఅఆలు దనికి
వర్ణ-ములనగునది మత్స్యముద్ర జీవుండు- అందుండు మరి
ద్వాదశాంగుళములను- పొందుగాభ్రూమధ్యమునదళద్వ
యము-అందు పావకదీప్తియుల రుచుచుండు- నందుహంతుల్లు
రెండునమరుచునుండు-కరిమధిన మాగు ప్రకాశముద్రదియె-
పరమాత్ముడచ్చటపతియె వెలుంగు-నందుకునవల సహస్రార
మందు- కాంతిమీర గను హాకార సకార బీజద్వయంబాత్మబిం
దువుగూడి- తేజరిల్లుచునుండు దేదీప్యముగను- గగనముద్రది
యనోకమలదళాక్షి- సగుణనిర్గుణరూపసచ్చిదానంద-
గురురాజచంద్రుండుకొమరొప్పదిగుల- సరవినన్నిటికిదా
సాక్షియైయుండు-పనిబూనవినుము బ్రహ్మాణొసలంబు-మో

నసియావృత్పద్మమునసిల్చియుండు-తరుణైనపవనుఁడాధా
రచక్రమున-విరివిగానేవేళవిహరింపుచుండు- యులసమాను
ఁడునాభియందునవ్యానుఁ- డలరసర్వాంగంబులందుతానుం
డు-గళమునరోమసంఘంబులయందు-తొలగకనాగవాతూ
లంబునరియు-ననఘులలాటమందాకూర్మఁడాపవను- డనువం
దఘ్రాణమందాకృకరుండు- కంఠిమీదనునుండుఘనదేవద
త్తు-డట బ్రహ్మరంధ్రమందాధనంజయుడు- అనుదశవాయు
వులంగంబులందు- మొనసితత్తత్కార్యములుసల్పుచుండు-ల
లినియిళాపింగళలుసుషుమ్నయును _ యలరారయాధార
మందుండివచ్చి- మొనసియాజ్ఞాచక్రమునమూడుగూడియు
నువొందగామరియంతటనిలుచు-దనరసుషుమ్నమంతటనిల్వ
కౌరిగి-యరుదుగాఘనసహస్రారంబుజేరి-గురుతరంబుగనత
నిగోప్యమైయుండు-దేహమధ్యంబునదిరుగుజీవుండు-సోహ
మనుచుమహాస్ఫూరణదీపింప- మొనసియహోరాత్రములను
జపంబు-నొనరంగయిరువదియొకట్వైయ్యారు- నూరునుజే
సియనూనంబుగాగ- నారునూరాదిగణాధీశ్వరునకు-నారు
వేలునుబ్రహ్మకార్వేలువారికి-నారువేలునురుద్రుడనుదైవము
నకు-వేయుసదాశివవిభవమూర్తికిని- వేయుపరమాత్మకు

వేసద్గురునకు-వాసిగాదినమునువరుసనర్పితము_ చేసుటకా
నియాజీవుండుమగుడి-భాసురమతినిట్టిభావంబుగాను_ యో
సారసాక్షిదియుక్తిచేగనిన_ కాశిగయాప్రయాగలునందె
యుండు-దేశికుడటమహాదేవుడైయుండు_ పోడిమిమీరజెం
పొందుచుమధ్య-నాడీసహస్రారనాళమైయుండు_నదియెస
రస్వతీయదిపరంజ్యోతి_యదియూర్ధ్వకుండలియదెసుధా
ధార-యదిభూతతతిహేతువదెతటిద్వల్లి- యదెచిద్విలా
సంబునదిపరమంబు_ యిటువంటిసుధదేహికింటనియ్యకనె-
కుటిలమార్గతనధఃకుండలిపొంచి-పటుశక్తినమృతంబుపా
నంబుసేయ-నిటువంటికీలకంబెరుగకదేహి-కాయమేననియ
హంకారియైయాశ్ర-నాయకుగనలేకనానావిధముల_ ము
క్తిబొందెదననిముందుగానకను_ శక్తిచేకర్మములసలుపు
చునెపుడు-గాసిల్లుచునుకర్మకాండలోతగిలి_కాశికిబోయి
తకర్కగంగలోన-అంటుడుండమునుంచినప్పడేదాని-యం
టుబోవునేమోక్షమబ్బునేతల్లి_ యనియిటుబలికినయాదేవ
హూతి॥ ❀

❀ జీవన్ముక్తివిచారఘట్టము. ❀

తననుతునీక్షించితగనిట్టులనియె_ పావనచరితజీవ

స్ఫూర్తినరున- కేవిధంబునగలుగునెరుగఁ వృమనిన- జనయిత్రి
జూచియాసంయమీంద్రుండు- మనమునహర్షించిమఱియా
విట్లనియె- వినవమ్మ జననియీవిశ్వంబునందు- మనుజులునన్యక
ర్మాంబులవిడిచి- తనుదానెదెలిసినధన్యునిజేరి- పనిబూని
ద్వాదశాబ్దములుశుశ్రూష- జేసిమెప్పింపగా శ్రీగురుమూర్తి
భాసురంబగవానిభక్తికిమెచ్చి- యసదృశసిద్ధాసనాసీనుఁ జే
సి- భసితంబుతత్ఫాలభాగమందుంచి- వానితత్పూర్వపుబ్రా
లెల్లదీసి- పూనితానొకబ్రాలుపొందుగాబ్రాసి- జడియకుమని
వానిజడుపెల్లదీర్చి- కడువేగ రాజయోగప్రకారంబు- సాం
గంబుగాఁ జెప్పిజడతపోమిటి- శృంగాటకంబున జేరిచూడనిన-
గురుమూర్తి నవుడుమఱి- వమీరిశిష్యు- డరుదుగాతనమాన
సాబ్జమందుంచి- పరమార్థసరణిసద్భావంబుమీర- పరమా
న్మృతధ్యానపరవశత్వమున- మనసుసహస్రారమధ్యమందుం
చి- మొనసితానపుడుషణ్ముఖయనుముద్ర- లోజూడజూడంగ
లోకమంతయును- ఆచోటులీనంబులైయంధకార- బంధుర
మైజీవపరమాత్మలకును- సంధానమొనగూడుసమయంబు
రాగ- ప్రణవమందపరోక్షభావానుగతిని- ఘుణఘుణత్కార
మైగగనమార్గమున- మొరయుచునుండుత్రిమూర్తిస్వరూ

ప- పరమార్థమనిదానిభావించివినగ- పంచనఖంబులేర్పడ
గానవచ్చు- నంచితముగనందునరసిచూడగను- గొనకొనికా
న్తైరుంగులుప్రప్ప- వృష్టియనుతరంగములుమయూరపింఛ
ములు- సలలితవిమలనక్షత్రముల్ దీప- కళికలురవిచంద్రకళలు
శోభిల్లు- వింతగానప్పుడువెలుగులోపలను- సంతసింపుచునుం
డుసద్గురూక్తముగ- బూనియుండినపూర్వబోధలోజెంది-
జ్ఞానాంజనమునిశ్చలమ్మొప్పజూచి- కపటప్రపంచాంధకారం
బుదాసి- యపుడుస్థావరజంగమాకృతులెల్ల- మొనసిభూమి
నణంచియున్నిటముంచి- యనలంబులోవేల్చియనలంబుజేర్చి-
యనలంబునాకాశమందునగూర్చి- ఘనమైనశూన్యమార్గం
బుననిలిచి- తరుచైనహంకారతత్వముల్మీరి- యరసిమహాత
త్వమతివేగదాటి- శ్రీమహితానందసీమలోజేరి- యామోద
మలరిదృశ్యావళుల్ మరచి- సకలితానందుడైశాంతివహించి
వెలిలోనులోలోనువెలియునుగాని- తెలివిదానసిచూచుదివ్య
శాంతునకు- ముక్తెల్లవిడుచును మోక్షంబుగలుగు- నిట్టిజీవన్ము
క్తియెంతజూచినను- కాశిగయాప్రయాగలనైనలేదు- దేశ
దేశంబులుతిరిగినలేదు- వెలయసంసారముల్ విడిచినలేదు- బ

ఉత్పత్తి పాపసలు బట్టిన లేదు-శిలల బొమ్మల బూజ జేసిన లేదు,
తలపడి గంబరత్వములలో లేదు - జడలు దాల్చిన లేదు సార్వ
కాలంబు-నడవుల వసించియు-లసిన లేదు- స్నాన దాన సకా
మ జపముల లేదు-మౌనంబులను లేదు మాటల లేదు- వితరణం
బుల లేదు విద్యల లేదు-వ్రతములలో లేదు క్రతువుల లేదు-మత
ములలో లేదు మహిమల లేదు- సతతంబునన్ని యుసల్పు వార
లకు-నల రార గాను స్వర్గాదిభోగములు- కలిగియా పుణ్య
ముల్ కడ ముట్ట గాను-సమసిన ప్పుడె బాళ జన్మంబులెత్తి-హిం
సలబడుచుందు రెప్పటివలెను- గనుక స్వర్గాదిభోగములి
చ్ఛయింప-కనుమ నశ్శుద్ధిజకర్మగ జేసి పరమ-సద్గతి గాను విచా
రించియు పుడు- సద్గురుచే వేదసారంబు దెలిసి- మమతవీడి త్రి
కూట మార్గంబు జేరి-రమణీయ సాంఖ్య తారకమనస్కము
ల- గలిగిన యనుభవక్రమములు దెలిసి- సలలితశివయోగస
చ్చిదానంద వైరాగ్యసుఖ కేళి వారిధిలో మునిగి- యవధూ
తభావుడై యాత్మను జెంది-తాననే టియహంబు దగ్ధంబు జేసి,
తాను తానై యున్న తత్వంబు దెలిసి- నిగమాంత వేత్తయై నిలి
చిన వాడు మగుడిందు రాడు జన్మము లెత్తబోడు- మరికొంద
రీ మహా మహిమ గానకను-గురునాశ్రయింగనిక మార్గ గురు చెంత జే

రి గాథలో బడి మహాకఠిన మార్గమున-సాధనంబు గయోగ
సరణులు దెలిసి-యలమట వాసనాభ్యాసముల్ చేసి-చలమున
బాహ్యలక్ష్యములు జూచుచు- కూలంకషములో నిగురిగాన
లేక-లాలితంబు గ మంత్ర తల యుహార యోగ ఫల వాంఛలను జి
క్కి- పామరుల గుడు-జలబుద్బుదము వంటి జన్మంబులకును- సి
ద్ధులు గోరి ప్రసిద్ధమైయోగ- సిద్ధాంతమందును స్థిరమతి లేక-
యగణిత విషయసుఖాసక్తి మీర- శగమణి మంత్ర సిద్ధక్రియల్
నేర్చి-మరి పామరుల కెల్ల మహిమలు జూపి, తిరిగెడు వారలీదే
హాభాసను-వీడగా నేరక వేదాంతమందు కూడ నేరరు పట్టి
గుంభనే గాని-పరము క్తిబొందెడు వాడు త్రికూట- ములు నిష్ఠ
తో జేరియునికియు జెంది- వెలపు గా త్రివేణీసంగమమున-జ
లకంబులాడి ప్రశాంతివహించి- వెలి ప్రపంచంబును విడిచి యా
లోన-నిలిచి వెలిగి తెలివి నేననినిజము-నరసిన బ్రహ్మవిద్యాధు
రంధరులు-గొనకొనికాను సిద్ధులు గోరబోరు-యూరక సం
సారయుక్తులై యుండి- ధారాళముగ తప్పుదా ముబూచుచు
ను- జలజ పత్రంబులో జలము చందమున- నలరి సంసారమం
దుండియుంటకనే-యుందు ధన్యులు సిద్ధయోగులు గాక-ఖండ

విద్యలు నేర్చి గర్వంబు మించి- స్తంభన మోహనోచ్చాటన మం
త్ర-జృంభణంబులు జూపి చెలగెడువారు- పవన యోగము నేర్చి
పటుయుక్తి బెంచి- యవిరళంబుగ తటాకాంతరమందు- మ
హామజ్జా పుటకు పద్మాసనంబునను- సహజంబుగా నుండె జను
ల మెప్పించి- బద్ధులై యంతకు పరమైన యోగ- సిద్ధాంత మెరు
గక చెడిపోవువారు- కడుపునిండగ నుదకంబును బీల్చి- కడుపు
లోమల మెల్లగడిగి శోధిన్చి- యిదియాత్మ సిద్ధియని నిశ్చయిం
చి- ముదమొందితమలో నెమరి సేటివారు- వాయుధారణ జే
సి వసుధ వెయ్యేండ్లు- కాయంబు కొన్నాళ్లు కాపాడువారు- ఆ
త్మానుభవులు గానరసి వీక్షింప- ఆత్మను గాంచిన యవధూత
మూర్తి- యలనభోమధ్య కుంభాకృతి గాను- వెలిలోను వెలు
గుచు విషయ సూన్యముగ- జలరాశిగత కలశంబు చందమున-
పాలుపొంద వెలిలోను పూర్ణమై నిండి- యంతయు దాగాక
నంత దానగుచు- సంతతానందాబ్ధిచంద్రుడై యున్న- యత
డె యోగీశ్వరుడతడె ధర్మాత్ము- డతడె పరాత్పరుడతడె సద్
గురుడు- యిటువంటి గురుతత్వమెరుగక నీవు- మటుమాయ
గా జిక్కి- మైనీడవలెను- తనవారు పరవారు తగు పాటిబంధు-
లని మోదుభ్రమలు సత్యంబుగా నమ్మి- నను జూచి నీవు కానలకే

గదగునె- యని పలికితివి మాయననుసరించుకొని- భాసురమతి
నిట్టి భావంబు విడుచు- నీసుతుడను కాను నీరజేక్షణుడ- నానా
దుకదర్ముడత్యుగ్ర తపము- పూని చేసిన మెచ్చి పుత్రుడనైతి-
గాన నేనీ సొమ్ము గానునిక్కముగ - మానసంబున నిది మరువు
మో తల్లి- సుతుడని మదిలోన చూడకుమింక- క్షితితలాది లోకం
బులన్నియు నేను- పంచభూతము నేను ప్రణవంబు నేను- పంచ
కోశంబే నేను పరతత్వమేను- గణుతింప సోమభాస్కరవహ్ను
లేను- అణుమహత్తులు నేననయఖిలంబు నేను- సగుణభావంబు
న సర్వమందుండి- యగణితవిభవంబులనుభవింపుచును- పర
మైన నిర్గుణభావంబునొంది- సరవినంతటికిని సాక్షినైయుం
దు- నలినాక్షి జగములు నాయందె యుండు- లలన నాలోకం
బులందు నేనుండు- నలదర్పణంబులో నాననాబ్జంబు- చెలు
వొందప్రతిఫలించిన చందమునను- నాయందు జగములు నా
నావిధముల- మాయగా నీరీతి మలయుచునుండు- నటుగానము
కురమందా ప్రతిబింబ- మెటువలెదబ్బరో యెరిగి చూచినను-
నటువలె నాయందునఖిల లోకములు- మటుమాయగానుం
డు మైనీడవలెను- అగణితమైన విశ్వాకృతియగుచు- తగిలుండు

నెక్కడ దగలనివాడ - గానినిక్కంబు దక్కఁ గవిచారింప - నేనే
కర్తయు భోక్తనై న బ్రహ్మంబు - నని స్వస్వరూపంబు నంబకు
జూపి - ననుఁ దనునీక్షించి నమ్రతఁ జెంది - ఆడియాశలను బాసి
యంతయు త్రోసి - కొడుకు నా వేళ సద్గురుని గాదలచి - పావన
చారిత్ర పరమపవిత్ర - నీవంటి ధన్యుండు నీవంటి సుకృతి - నీవం
టి సత్పుత్రుఁ బాసి ధియూవిన మున - నావరసుతుఁడ వై వాగర్భ
మందు - కలిగినందుల కుబ్బ ఖ్యాతిగా నివుడు - వలనొప్ప నాకు జీ
వన్ముక్తి నమ్ము - యుంతియు చాలు మరేమి నేనొల్ల - నంతయు విడి
చితిని య్యాక్కృపను - నేనొల్ల భాగ్యంబు నేనొల్ల పదవి - నేనొ
ల్ల సంసారినీ చపు తెఱఁగులు - నీలీల తెలియక నేనిన్నాళ్లు - కాలం
బులూరకె గడుపుచునుంటి - సకల లోకాతీత సత్యమౌ తత్వ-
మిక నై పను దేశమ్ము సత్కృపను - అనవినిక పిలుడయ్యంపకి
ట్లని రెు - జననీ నీవత్యంత సద్గుణవతివి - కావున నీరీతిగా బ్రహ్మవి
ద్య - కావలెనంటివి గలుగదా నీకు - ననియిట్లు పలికి సిద్ధాసన
మందు - తన తల్లి తనని రియు త్రిలలాటమున - చెలువందగా భూ
తి రేఖ చేదీర్చి - నాలిన బుపోదోసిప స్తకమంటి - పొలుపొంద త్రి
విధదీక్షా ప్రకారమున - బోధింప దొణఁగెనా పుణ్య సాధ్వికిని -
సాధురక్షకుడు నిశ్చలతనిట్లని రెు - నోయమ్మ నీవింక నేకచిత్త

మున - మాయా ప్రపంచంబు మానసమందు - మరచి సీమాఱా
యు వై మాట దెలియు - మిరవుగా పరమార్థ మేపఱరిం
చెదను - దేవి నీవిప్పుడు దేహంబు గావు - నీవింద్రియం
బులు నిజముగా గావు - నీవు స్త్రీయును గావు పురుషుడవు
గావు - నీవు నపుంసకాకారంబు గావు - భావంబు గావున
భావంబు గావు - భావనాతీత సద్బ్రహ్మంబు నీవు - నీవెయ
ఖండంబు నీవవ్యయంబు - నీవె ప్రకాశంబు నీవె బ్రహ్మంబు-
నిను నీవు దెలిసిన నీకన్యము గను - కనుపించు వస్తువెక్కడ
నైన లేదు - అనియిట్లు పలికిన నా యింతి సుతుని - కనుగొని
పలికె చిక్కని యుక్తితోను నేనె బ్రహ్మంబు నై నిర్వికల్పం
బు - గానుండగా నెయీకరణేంద్రియును - ఆహారమును గ
లుగునట్లుండు టేమి - యో హాయి విచిత్రమైయున్నదిదీని-
భావంబు దెలుపు తప్పుడు మన్ననతడు - దేవహూతికినిట్లు
దెలుపగా దొణగె - నిదిసోమనాథవిశ్వేశ్వరు పేర - పద
వాక్యభవ్యసుబ్రహ్మ్యయోగి - చరణాంబుజాత షట్చర
ణాయమాన - పరిపూర్ణ నిత్య సద్భావనిమగ్న - మానస
యుగు వెంగమాంబ కారచిత - మైనట్టి రాజయోగామృత
సార - మందెన్న ద్వితీయ ప్రకరణము - పొందుగాత

కొండపురధాముడైన - వీరనృసింహుండు వెలయగైకొనిమె-ధారుణినాచంద్రతారార్క-ముగను॥

ద్వితీయప్రకరణము-సంపూర్ణము.

శ్రీరస్తు.

రాజయోగసారము.

తృతీయప్రకరణము.

శ్రీరాజయోగసుస్థిరమహామహిమ - సారమైవెలుగుము జగములయందు - హరిణాక్షినీవిప్పుడడిగినప్రశ్న-సరవితోవినుమతి సమ్మతంబుగను - ఘనతరమోహదుఃఖములును రెండు - దనరాగగామనోధర్మంబు లరయబలములైతగుక్షుత్పిపాసలు రెండు - నలప్రాణధర్మంబులనబడుచుండుమర్మంబువినుజననమరణముల్ దేహ-ధర్మంబులనబడుతరుణీలలామ - యిదియెషడూర్ములైయెల్లకాలంబు- నవిరళంబుగనాత్మనంటినట్లుండు- నాయాత్మకొకట్టినంటదూహింప- నాయాత్మసాన్నిధ్యమందు సంతతము.

—* పంచవింశతిప్రకరణములు. *—

గగనంబు శ్రోత్రమైగగనసంబంధ - మగుచున్నశబ్దంబు

నాలింపుచుండు - ననిలంబు త్వక్కులై యనిలసంబంధ-మనదగు స్పర్శనెయ్యెడనైన దెలియు - ననలంబుచక్షులై యనిలసంబంధ - మననొప్పరూపంబు నరుదుగాజూచు-జలముజిహ్వై జలసంబంధమగుచు - విలసిల్లురసమును వింతగాగ్రోలు - జగతియాఘ్రాణమైజగతిసంబంధ - మగుచున్న గంధంబు నిదురగ్రహించు - వరుసగాబలుకును వాగింద్రియంబు - చరియింపుచుండును చరణేంద్రియంబు - సొరిదిగానిచ్చిపుచ్చుకొనుహస్తములు - పవరుడిపాయుపస్థలు రెంటివలన - మలజలసర్జనమగుచునోతల్లి-నిలయంబులైయుండు నెరినెంచుకైన - మనముసంశయమెంచుమతినిశ్చయించు - దనరనేమైనచిత్తము విచారించు నన్నియునేను నేననియహంకార - మున్నతత్వంబునప్పొంగుచుండు-నంతఃకరణరూపమగుచుజ్ఞాతత్వ-మంతట తానెప్పుడమరుచునుండు - మొనసి ప్రాణాపానములు సంతతంబు- జననియుచ్ఛ్వాసనిశ్వాసరూపములు - నళిన మిత్రామిత్రనాడులలోన - నలరచరించు సోహంసోహమనుచు ॥ ౨౦ ॥ నదియజపాఖ్యమహామంత్రసంజ్ఞ - యు దెజీవపరముల కైక్యంబు దెలుపు - నకుటిలంబయి హృద

యాంతరస్థలిని - ఒకయష్టదళపద్మ మొనరుచునుండు-
నాలోనహంస దీపాకృతియగుచు - లాలితంబుగనష్టదళ
ములమీద - కరువలిచలనంబుకలిగినకతన - పరిశోభితం
బుగ బ్రసరింపుచుండు - నొక్కొక్కదళమునొక్కొక్క
చింత- దక్కఁగల్గుతద్ధర్మంబులెల్ల - వరుసగా దెల్పెదవల
నొప్పవినుము - సురరాజదళమునసుకృతంబుచింత - బ
లువహ్నిదళమునభక్షించుచింత - యలయముభాగమంద
లిపాపచింత - సంపన్నైరృతునిదోషములెన్నుచింత - నెరి
వరుణుని దిక్కునిద్రించుచింత - చాలవాయువుదిశలఁ సం
చారచింత - యాలోనదనదునందలిధర్మచింత - వనిత
యీశాన్యమునవైరాగ్యచింత - ననబోణియాజ్యోతినలిన
మధ్యమున- పన్నుగానిలిచినపరమార్థచింత - యెన్నెన్ని
చందంబులీశరీరమున - ఇద్ధవృత్తులుగా బ్రకాశింపుచుం
డు - నండజయానసీవదియేమిగావు - యావేళజెప్పినయ
ట్టిచందమున - పావనమగుపరబ్రహ్మంబునీవు- గగనమద్ద
ములోనకనుపించుకరణి - నగణితంబుగ బ్రహ్మమాబుద్ధి
యందు- ప్రతిఫలింపుచుచిదాభాసాఖ్యనమరె- నతడుజీవు
డనంగదనరిపెంపొందె - నలరారనాజీవుడానవాబ్జమున-

వెలసిజాగ్రతయందువిఖ్యాతినమరి- స్థూలాభిమానియైసొం
పుగావిషయ-జాలంబులోక్రీడసలుపుచునుండు- డనరకంఠ
మునందుతైజసాఖ్యమున- నాసూక్ష్మదేహాభిమానిగనావహిం
చి-యంతరేంద్రియములననుసరించుకొని- వింతవింతగస్వ
ప్నవిభవంబు గాంచి-తదనంతరమునరుద్రగ్రంథిజొచ్చి-పద
లంబు గానంపుప్రజ్ఞాఖ్యనలరి-కారణదేహంబు గైకొనియచ
ట-ధీరుడైయంతరేంద్రియములనణచి- తెరగొప్పఁటసుషు
ప్తినిజెందియవల-సురుచిరమైనవిష్ణుగ్రంధిజొచ్చి-ఘనమహా
కారణాంగంబుధరించి- యనువందనచటతుర్యాఖ్యవహిం
చి-మరియునందుండిబ్రహ్మగ్రంధిజొచ్చి-సరవితుర్యాతీతసం
జ్ఞవహించి-క్రమముగానాధారకమలంబుజేరి-యమరనచ్చ
టపరమానందమేమి - కరమొప్పతృణముండక్రమ్మరదిరిగి॥
గం॥ సరగుననామపంచకముసుగూడి- మొనసియాజ్ఞాచక్ర
మునన నిల్చియుండు-వనజాప్తుడుదయించివచ్చినజ౨లు-మారి
సితత్తత్కార్యములుసలుపుపగిది-నరయభ్రూమధ్యమందా
త్మకాసరరుహ-నిలిచియుండినవేళనిఖిలేంద్రియంబు-నలరా
రతమపనులన్నిగావించి-యవలసుషుప్తియందమదినంబణగు
నవియెల్లనీవుగాదాయుక్తివినుము-అనువందనివియెనీవైనను

షుప్తినను నిత్యమొందకు నశ్వరంబగుచు॥౧౦౦ నీకు నాశము
లేదు నిత్యంబటంచు ప్రాకటంబుగ శ్రుతుల్ పలుకు చునుండు-
కావున విలయమవక డనీకుగలదె- యీవిధమింద్రియావస్థల
నయిన- భావమెల్ల దేటపర చెదవినుము- సావధానంబుగ
చక్కగానిపుడు- ఎప్పుడు నీ దేహంబు నెరిగెడి తెల్వి- యపుడు
సుషుప్తి యంతదియందు బోయె- సహజంబుగా వాసనణి
వెట్లన॥౧౧౦॥ అహమని యెడి భావమా సుషుప్తిలోన- లయ
మైన వేళ నీలాలితజ్ఞప్తి- జయము గానచట నే సాక్షినై యుం
డు- యిది లేక యుండిన యింతలోగానె- నిదుర మేల్కొని లేచి
నే నింత తడవు- పొలుపొంద గానిద్ర బోయితిననుచు- తెలియు
వారెవ్వరా తెలివియు గాక- యా నిర్గుణజ్ఞప్తి యందుండగా
నె- పూని యహంకృతిబాడము క్రమ్మరినె- యీ నిర్గుణజ్ఞప్తి
యిట లేక యున్న॥౧౨౦॥ పూని దానికియె దెపోకడైయుండు-
మా మంచిదట్లయిన మానితజ్ఞప్తి- యంచితమై దేహమందు
తానుండి- మందమై దేహంబు మరచు టేమనిన- యందహంకృ
తి లేక నా నిర్గుణాత్మ- తానుతానై యుండు తన్మయత్వమున

గా నన నహంకృతికరణి సంతతికి- అపర కారణమయ్యెనా య
హంకృతికి- నమలాత్మ కారణమని చెప్పబడును- అరీతి యెట్లన్న
నయ్యహంకార॥౧౩౦॥ మారయ సుప్తి నొందణగిన యపుడు-
నిండి వెలుగుచునుండు నిర్గుణజ్ఞప్తి- యుండగా గదమరి యొక
కొంత ప్రొద్దు- గనిన పిమ్మటనైన గ్రక్కున లేచి- గను నీ ప్రపంచ
సంగతులాత్మ సిచట- నుండక యున్న యేయూహింపరాదు-
ఖండితంబుగ సర్వకారణమాత్మ- యా యహంకృతి హేతువ
ఖిల కృత్యముల- నా యహంకృతి శూన్యమైన వేళలను- సత్యా
త్మకీ ప్రపంచ క్రియల్ లేవు॥౧౪౦॥ నిత్యమై శుద్ధమై నిర్వికారము
న- తాను తానై తాను తనలోనె వెలుగు- గాన యాత్మ యె నిర్వి
కార నిర్గుణము- యిల స్వయంజ్యోతియై యిది ప్రకాశించె-
లతిమీర గాను కాలత్రయంబునకు- నరయ నవస్థాత్రయమున
కు దేహ- కారణాలకు మూలకారణంబగుచు- సుక్షేత్రనయ
నాగ్రసుషిరాంతరమున- నతుయంబై పరమామృతనిత్య- పరి
పూర్ణమై పరబ్రహ్మమై విమల॥౧౫౦॥ తరమైప రాత్పరతత్వ
మై భేద- రహితమై యమితమై రమ్యమై మూడ- సహజమై యచ
లమై శాంతమైయొనర- సదమల వేదాంత సారమై మరియు- ని
దురకు మొదలు గా నిర్మలంబైన- తెలివికి తుదయునై దేదీప్యమౌ

గుచు-సలలితమైసర్వసాక్షియైదనరి-గణనాథకానందకారి యునగుచు-ననువృతుననువైనయనవరతంబు- నామహత్తుకు మహాత్తయిరెంటికన్న|౧౬౦॥ తామించిపరమసత్తామాత్ర మగుచు_వెలిలోనుశూన్యమై వెలిలోనునంది- వెలిలోనుగాక నేవెలుగుచునుండు-అదినీవుగాజూచియానందమొందు-మది యెట్లనేనాదుననియంటివేని- యుద్ధంబులోజొచ్చినటువంటి గగన-మద్దంబుభిన్నమైనప్పుడుతనకు- కారణమైనయాకాశ మునగలయు-నారీతిగాబుద్ధియణగినపిదప-పరికించిజీవుడక్ పంచవింశకుడు॥౧౭౦॥ అరయగావక్ర్యంశకాభిధానంబు-క లిగినయాబ్రహ్మకళయుండెగలయు- నెలనాగభావింపుమిది సౌఖ్యసరణి-యిదిశాస్త్రములచేత నెరిగినంతటనె-పాలుపై నసంశయంబులువీడరాదు-వరశక్తిసుజ్ఞానవైరాగ్యసరణి, నరయుచునీయోగమనవరతంబు-మననంబుచేసిసమ్మతమొం దవలయు-మననంబు [illegible] రేని-యామనంబును నింద్రియాదులగూ [illegible] శత్రునగణమునాశ్ర యించు- కావున [illegible] గావలెనిలుపకె కట్టడిదీమనంబు [illegible] నొంట్టి-ధీరుడుదా

నిజంపింపగానేర్చు-ననియిట్లుపలుకగానాచంద్రవదన-తన యునిజూచిసంతసమొప్పబలికె॥ ❋

తారకలక్షణము.

ఓతండ్రితారకయోగలక్షణము-ఖ్యాతిగాదెల్పవే గడతేర్చుమనిన - ఆనందమునుబొందియమ్మహామహుడు॥ ౧౯౦॥ పూసితల్లికినిట్లుబోధింపదొణగె- నోయమ్మతారక యోగలక్షణము-పాయకనెరిగింతుపట్టుగావినుము_ క్రమ మొప్పసకలయోగంబులలోన-విమలమై శ్రేష్ఠమైవెలయు తా రకము-వినవమ్మయిదిరెండువిధములైయుండు- నేనెపూర్వా పరయోగంబులనగ_ అమరనచ్చటపూర్వమగుతారకంబు- క్రమమొప్పరాజయోగంబపరంబు-గరిమతోపూర్వయోగ ముతొలుతవినుము॥౨౦౦॥ తెరగొప్పసకలవాతీమయం బులగుచు_భాసురలీలరూపగుణంబులైన- యాసోమసూర్య బింబాంతరాళమున-ధళధళవెలిగెడితారకలోన-నెలవుగా వానగూర్చిసటలంబుజేర్చి-యొకింతభూమియుగంబొనరం గపైకి-నికిరించినడిమింటనిలిచిచూచినను- అచటవాత్మప్ర త్యయంబులావేళ-ప్రచురంబులైతోచుబహువిధంబులను।అ విచూచుచునుమనంబట్టుపోక- నవిరళప్రజ్ఞతోనచటనిల్చి

చును।మనమట్లనిలిచినమారుతంబవుడు। పసపడితాపట్టుబడియుండునచట-పాసగమారుతమనంబులుగూడియున్న-నసదృశంబగుబుద్ధికప్పుడేకాగ్ర।భావంబుకలుగునాభావంబుసగుణ- భావంబులెల్లతప్పకచూచుచుండు- ఆచూపుప్రత్యయంబభ్యాససరణి - చేజూడజూడసచ్చిదమృతాంభోధియందుదృశ్యంబులునణగియున్నిటికి॥౨౨॥ జెందినయెరుకదాశేషించియుండు-మొనసిధ్యాతధ్యానములులేకయుండువెసరాకనిమ్మగవెలుగుచునుండు- అదియమనసాక్ష్యమగువరయోగ-మదియె దానికిపరంబైనదిలేదు-క్రమముగాసకలయోగవిధానములకు-రమణీయమైతానె రాజగుచుండు-కావునరాజయోగంబనుపేర- పావనమైగోప్యభావమైయుండు-మురువుమీరిత్రికూటముకుపూర్వమందు॥౨౩॥పరికించిగననొప్పుపావనసలము-దానిపైభూమ్యాదితత్వంబులైదుపూనినవర్ణముల్ వెలుగుచునుంటు- నీనిగ్గులోనుండునవలమండలము- దానిలో గానుండుతరణిమండలము-మరిదానిలోచంద్రమండలముండు-నరుదుగాదానిలోనంకురంబొకటి- యిదిగొప్పభవ్యాకారమైచెలువుమీర- నదిబీజమైయుండునఖిలంబులకును-అచటప్రవర్తిల్లుచునఖిలదృశ్యములు॥౨౪॥ప్రచు

రంబుగాపరాత్పరవస్తువరయ- ఘనతరాపోజ్యోతిగతినిరేబగలు-మొనసియంతర్బాహ్యములవెలుగుచుండు- నీరీతినుపనిషదర్థసూచకము-వేరెచిత్తములేకవినదృఢంబుగను-అలరారనీలతోయదమధ్యమందు- వెలుగువిద్యుల్లేఖవిధమునమరియు సురుచిరనీవారశూకంబుపగిది- నరయపీతచ్ఛాయమనుతుల్యమగుచు-చెలువందపావకశిఖదానినడుమ॥౨౫॥పన్నగావ్యాపించిపరమాత్మయుండు-నిదిబ్రహ్మాదిదేశికుడిదియెవిష్ణుండు-నదియె దేవేంద్రుండునదియెనక్షరము- అదియెపోపరమంబునదియెస్వరాట్టు- నదియెసత్తామాత్రమనియార్యజనులు-తలతురుభేదవాదములలోచొరరు- తెలివిచేతమదించితెలియనివారు-తరచుగాదైవభేదంబులెన్నుదురు-పరతత్వమునభేదభావంబులేదు-బంగారమొకటియైబహుభూషణములు॥౨౬॥శృంగారములచేతచిత్రంబులైన-నామరూపంబులెన్నగవేఱైన- హేమంబునకుభేదమెందైనగలదె-ఆరీతివెల్గుపరమాత్మజూచుటకు-సావధానంబగుశాంభవిముద్ర-వలనొప్పతెలియగావలెనెట్లయనిన- నలుపాద్యవిదృష్టియామవసదృష్టి-యాలపౌర్ణమిదృష్టియనెడిసంజ్ఞ

లను-విలసిల్లుచునుమూడువిధములై యుండు, పరగనీమూటి
లోపలతొలి రెంటి, పరిహరింపుచుమహాప్రజ్ఞ దీపింప-సరవి
మూడవచూపుసాధింపవలయు-మరినేర్పుతో లక్ష్యమనువెలి
దృష్టి-కలిగి రెప్పలపాటుకలగకుండినను-విలసితమగుశాంభ
వీముద్రయగును-యీముద్రధరియించియే కాగ్రమతిః, యీ
మధ్యయముజూడనపుడు మానసము- కరువలి క్షీరోదకన్యా
యముగుచు-పరువడిగూడిలోపలనిలిచియుండు, నొనరంగ
నందులోనొకటిచలించి॥ ౨౮౦॥ చన రెండవదియునాసరణి
దీపింప, నా రెంటినొకచోటనమరగాగూర్చి-సర్వంబుమరచి
నిశ్చలతవహించి-నిర్వికల్పసమాధి నిలిచినదియె- రాజయో
గంబువిరాజమానంబు- నైజమౌసచ్చిదానందపదంబు-పా
టించిబుద్ధినీభావంబునందు - నాటించుమనిపలుకునందను
జూచి - నాతండ్రిసచ్చిదానందలక్షణము, ఖ్యాతిగాదెలి
పినకొగరుణించుమనిన ॥ ౨౯౦ ॥ జననివీక్షించివిశ్వాసం
బుతోడ - మునిరాజచంద్రుండు మొనసియిట్లనియె - నలి
నాక్షిసచ్చిదానందప్రభావ - మెలమితోనిపుడు నీకెరిగిం
తువినుము- లలినొప్పుచున్ననీలజ్యోతిలోన-విలసితచిద్బిం
దువెలుగుచునుండు - సరసమైయచటనేస్ఫటిక తేజంబు-

స్థిరమైనయాపరశివకళై యుండు। జననయాశివకళేసత్తన
నొప్పు।నవఘుచిద్బింబుచిత్తనగజెంపొందు॥ ౩౦౦॥ నవిరెం
డుగలయుటేయానందమగుచు । వివరంబు గాతత్వవిదులె
రుంగుదురు।ఒనరంగనదియెయింకొకరీతి గాను। పనిబూని
చెప్పెదవాటించివినుమా నలినాక్షియీసర్వకామరూపము
లు।నలునొప్పసచ్చిదానందంబుగలవు। ఈరూపనామంబు
లందంటియున్న।యిలయస్త్రీభాతిప్రియములుభావింప। నలి
నాక్షిసచ్చిదానందంబు గాదె। యిదెసచ్చిదానందమిందుని
భాస్య॥ ౩౧౦ ॥యిదియుని కొకరీతియొంగ జెప్పెదను సత్తు
లింగమనంగసహజమైయుండు। చిత్తనసంగంబు చెలువంబు
నొనరు।యీరెండునొకటియయ్యెవగదృశ్య। కారణమైవి
శ్వగర్భమైవెలుగు । నువిదరొయింకొకభావముకనుము।
వివరించిచెప్పెదవిశదంబుగాను। అలఘునాదములింగమనగ
బెంపొందు।నలిబిందువగుధునునమరునారెండు। ఘనశసాం
ఖ్యంబైనకళయగునదియె । పెనుపొందనాదంబుబిందుకళ
యనగ।నీమూటికాధారమేస్థానమనిన। కోమలమైనత్రికూ
టస్థలమున। లలితమైయొప్పునీలచ్ఛాయవలెను । పొలుపొం
దునట్టియాపోజ్యోతివమమ । విలసితచిద్బిందువెలుగుచు

సుండు। నలరనాబిందులోనలఘునాదంబు । పలుకుచునుం
డునుపరమార్థమైన। కళనాదబిందుసంకలితమైయుండు।
అదెమూలప్రకృతియునదే దేవహూతి ౩౩౦॥ పదిలంబుగా
నుత్వంపదతత్పదములు। అసిపదభావమింకను తేటగాను।వి
నుమికదెలిపెదవిను మాక్రమంబు। దనరంగత్వంపదార్థము
జీవుడనగ-విను తత్పదార్థంబువిమలపరమాత్మ- యీరెంటికై
క్యమెయసిపదంబగును-సాదోక్తిగాదీనిసరణిభావింపు- మ
దెతత్వమదెభావమదెనిరాలంబ- మదెసర్వసాక్షీనీవదియె
తలంపు-అలరగానీచందమనవరతంబు॥౩౪౦॥ తలపుచునుం
డునంతలక్ష్యమందు - వెలుపలలోపలవెలిసియానధూమ-
పొలుపొందవెలుగునాపొజ్యోతియందు నిదురజెందినరీతినిలి
చితివేని- అదియెయంతలక్ష్యమనిచెప్పబడును- అదిమహా
కాశచిదాకాశమనగ ఘనతరంబైనచిద్గగనంబనంగ- దన
రారునీనభాశ్రయముగాపించి - యొనరంగనొకటితోనొ
కటిగూర్చి-యగణితంబయినచిదంబరస్థలిని॥౩౫౦॥తగ
నిల్పనదియెనంతలక్ష్యమగును- జననినీమనమునిశ్చలమయి
నదనక మొనసియంతలక్ష్యముద్రయేమరకు - మదివే
మతినిజనారాదులకయిన - మతిసంశయంబులు మానవే

మికను- కావుననీవునిక్రమముతప్పకను - కయివల్యచిన్మా
త్రకళయందుబుద్ధి-నాటించిసచ్చిదానందపదంబు- పాటిం
చినీవనిభావింపుచుండు తెలిసినతెలివియు తెలియనిమరుపు॥
౩౬౦॥ తెలియకానందాబ్ధిదేలియుండిన దే- బ్రహ్మసాక్షా
త్కారపదమని తెలియు. బ్రహ్మానుభవమందెపట్టుగానిలు
వు- మొనకనీవనుచునీవెరిగినవెనుక- వరుసగానీదేహవాస
నల్మగుడ-కలిగిననదిబంధకము గామనీకు-వలనొప్పసాధ్య
శ్యవాక్యంబులనుము- చెలువొందముత్యపుచిప్పలోవ్రాలి-
సలిలంబుముత్యమైచిప్పలోబడిన- తొల్లిటివలెనేలతోయము
యిపోవు॥ ౩౭౦॥ తల్లినీవరీతిధన్యతనొందు-నియాత్మనీవ
మైయెలిచినవెనుక- మాయనన్నటుగామాయయేదనిన- ని
న్నుగానకతనువునీవనిభ్రమసి- యున్నాళ్లుపరమార్థమె కా
గకయున్న-యిదియుపోమాయయింకన్యంబుగాదు_ మదిను
న్నొకరూపుమాయకులేదు- అదియుసర్వదనియ్యమదియ
నిగాద-యదిగల్గిలేనిదియదిమాయవిద్య-యదియెట్లజనియిం
చునదియెట్లవణగు॥౩౮౦॥ నదితేటపరచుమన్నను చెప్పదొ
ణగె- పరిశుద్ధమయిననభంబువీక్షింప- సారదినీలచ్ఛాయ
జూపట్టునటుల-నిర్మలమైవెల్గునిర్గుణమందు- కర్మకర్మంబు

గాఁగలిగినమాయ- యెందెందుఁజూచినయేకమైయుండు-
నుండిగనుదుచూడనుండునుమాయ - యెందులేదనిచూడ
నెటులేనిమాయ-యందునీలత్వమాకాశంబునందు- నెటు
వలెదబ్బరోమెరుకతోఁజూడ॥ ౩౯౦॥ నటువలెనేదబ్బరై
యుండుమాయ-యిదివరదాకనిన్నెవసినమాయ- మదితో
డనీమాయమాయమైపోయె- మాయలోపలిమాయమ
హాసిద్ధ్యమాయ-నీయఖండజ్ఞప్తిగ్గుణమాయ- యిటువం
టిపరమార్థవిద్యాశ్రీలోన- కుటిలవృత్తులకుసద్గురుదూషకు
లకును-నత్యంతవిషయేంద్రియాసక్తులకును-సత్యహీనాహం
పనిసంశయాత్ములకు-భీతాత్ములకువిశ్రభేదవాదులకు॥౪౦౦
నీతిశూన్యులకునసిద్ధయాళులకు- ధానంబుగలనహంకా
రచిత్తులకు-కామకర్మాసక్తిగలుగువారలకు- నుపదేశమి
చ్చినయూరకేతేః-విపరీతసంశయాస్పదులౌదురింతె- గాన
దృఢజ్ఞానకలితులుగారు- గానయీసద్విద్యగావలెననుచు-
అడిగినప్పుడెఃశ్రీనాథుఁడటంచు - నెడబాయకేవిద్యయి
య్యఁగారాదు- యీవిద్యకర్హుఁడింకెడవంటివేని॥ ౪౧౦॥
పావనవైరాగ్యవద్ధతులెరిగి- తలఁగకముదటిసాధనచతుష్ట
యము- తొలఁగనభ్యాసంబుజేసినవాఁడు- శమదమాదులుగ

ల్గినసద్గురుపాద- కమలంబులేగతిగానమువాఁడు - కనుల
ముందరపరాంగనసిల్చియున్న - తనుగన్నతల్లిగాఁదలచిన
వాఁడు- పరులవిత్తములగుపకెనవీక్షించి- యురిమురితనకేల
నంటనివాఁడు-యొకఁడిసంసారమెక్కుఁడగల్గు॥ ౪౨౦॥ నె
కఁడననగునేనెవ్వఁడటంచు- తనుదానెవెదకుచుతనమనం
బునను-పనిబూనియీశ్వరార్పణముజేయుచును-విగతసంక
ల్పుడైవిహితకర్మములు-తగసల్పుచునభూతదయగలవాఁ
డు-సంతతంబునుయదృచ్ఛాలాభమునకు- సంతసింపుచుసా
ధుజనులతోమైత్రి-శాంతవర్తనముచేసటిపెడువాఁడు- ఆత్మ
వేత్తలనొకఁడసారివంచించి-యదిదెల్పుమిదిదెల్పుమనిత్వర
పడక॥౪౩౦॥సదమలబుద్ధిధర్మమనవరతంబు- నాత్మలోభా
వించియులరెడువాఁడు- కారణగురుమూర్తికనుగొన్నలో
నె సారెకుమెలఁగుచుసామియింకేమి_ శరణంబులేదుమీచర
ణద్వయంబె-శరణంబుమాకునిశ్చయముగాననుచు-పదరితా
నడుగకభక్తియేమరక-కైదండశుశ్రూషజేసెడువాఁడు- నవ
నిలోవిద్యకునర్హుఁడయుండు- నవలసంశయములురావల
దిందు॥౪౪౦॥ నిటువంటిసద్విద్యనెరుఁగనేరకను- మటుమా
యచేజిక్కిమదమత్తులైన - ఘోరాత్మకులబారిగొ(రె

లుగాక-వారికెక్కుడిదిజీవన్ముక్తిసుఖము- యెంతెంతపాప తిర్యగ్జంతుతతుల-యందుజనింపుచుండగను- పొలుపొందనటుకొంతపుణ్యశేషంబు- కలిగియామనుజుడుగాపుట్టినపుడె-కనవచ్చుమోక్షమేగతియైననిపుడు- గనలేనివానికిగలుగునేయవలె॥ ౪౫౦॥ యిపుడిట్టిసుజ్ఞానమెరుగనివారు-చపలాత్ములైమరిజన్మజన్మమున- పాపంబులేచేసిపారంబులేని-రూపంబులోనెన్నుచుతేలుచుందు- రిటువంటిసంసారమోహామంతయును-పటువిరక్తినిద్రోసిపరమాత్ముడైన-కారణగురుజేరికడతేరినట్టి- ధీరమానసుడాదిదేవుడైనిలిచి-పన్నుగాతనఘటప్రారబ్ధమునను- యెన్నిదినంబులీయవనీతలమున-విహరింపుచుండునవిశ్వమంతయును- మహిమమీరవినోదమాత్రుడైచూచు-శాస్త్రార్థములువిచారింపబోడట్లు-శాస్త్రపద్ధతికమలసరణిగైకొనడు- తలపునవిధినిషేధము లెంచబోడు - చలముచేనొకరినిసేవింపబోడు - భేదవాదులతోనబెట్టుగాతరకు - వాదులాడడుగురుపరలబ్ధమహిమ - వదలిడాంభికములువచియింపబోడు - మదినుబ్బితపమహిమలుజూపబోడు॥ ౪౬౦ ॥ యెందుజూచిననేమియెరుగనివాని - చందంబుతోమహాసాత్వికుడగుచు - న

తులప్రకాశుడైయానందమొందు - నతడిలనవధూతయనిపించుకొనును- విలసితముగబ్రంహవేత్తలక్షణము- తెలిపెదవినుమింకతెల్లంబుగాను- గురుకటాక్షంబునగురిలోనభ్రమసి-గుణతరసంసారగోష్ఠియందుండు - నములుడయిలౌకికమనుసరించుకొని - యమరంగశత్రుమిత్రాదులబ్రంహ॥ భావంబుగాగనిపరమతత్త్వైక్య-భావుడైయెపుడునిర్భరచిత్తుడగుచు-వాసినింద్రియములువ్యాపారములను-చేసియుణంగునుసిద్ధంబటంచు- పరమాత్మతానునుభావమేమనకనరుదుగాసంసారియగునొక్కవేళనుప్పొంగియోగినైయుండునొకవేళ-నెప్పుడెట్టుండుటనెరుగంగరాదు- ఘనమయినరాజయోగప్రకారమున - తనయిచ్చగానుస్వతంత్రుడయియెప్పుడును ఆతనికికొదువలేదటుచరించినను- ప్రతిజూచిమీపాదపద్మంబులోను-జలమంటనట్టిసిసరణిదీపించు-నలరుదేహంబునబ్జపత్రమున- డనరంగజలమునదానంటదెపుడు-మనుజులుకొందరామహిమగానకనె- సంసారియైమనచందంబునుండి-హంసస్వరూపమెట్లగుననీడనుచు- దూషింపుచుందురతోడరియారీతి- దూషించువారికితొలగకయోగి॥ ౫౦౦॥ చేసినదుష్కృతంబుల్ చేరునాక్షణమె-వాసిగాకొంద

రావర యోగీశ్వరుండు-నిలుకడగాభక్తినిలిపి సంతతము- వెల
యుతద్గుణములువినుపింపుచున్న- వారికినా యోగివాంఛలు
లేక-ధీరుడై చేసినదివ్యపుణ్యములు-చేరుచునుండు ప్రసిద్ధంబు
గాను సారెకీలోకాను పాపంబుకొరకు-నిర్మలుడగు యోగి
నేర్పున జేయు-కర్మముల్ రెండు భాగంబులై పోవు॥౫౧౦॥ న
తసికేసి రెండునంటదూహింప - నతడనిర్వేదుడైయానంద
మొందు-నిలతొల్లియవధూతయాబ్రంహవేత్త-పొలుపొంద
సమయుక్తిబొందుచుండుదురు - యితడువిరక్తుడైయడవి
లోనున్న- నతడుసంసారియై యింటిలోనున్న- నెపుడావత
నిరువలెన్నంగరాదు- తలపక మోక్షమిద్దరికినిసమమె-పొ
పొందసంచితపూర్వజన్మమున-బలముగా కేశవోపాసన
జేసి॥౫౨౦॥గురుతర మోక్షమే కోరినకతన- పరువడి తాను
ప్రారబ్ధగతిని- అరుదుగా సంసారియైముక్తిబొందె- పరి
కించిచూడనప్పర మావధూత- యిలపూర్వజన్మంబునందు
శంకరుని-చెలగియుపాసనజేసిభావమున- క్రమమున మో
క్షమే కామించుకతన-రమణీయ్యలీలవిరక్తుడైనిలిచి-మోహ
పాశములనా మొదలంటగోసి- సాహసుడయిముక్తిసాధిం

చుకొనియె॥౫౩౦॥ఇలువురకును మార్గమేకమే గాని-తరుణీ
లలామ భేదములేదుచూడ- మదిలోననీవిట్టిమహిమభావించి-
మదికిరమ్యంబైనమార్గమందుండి- గురుతరముగ పంచకో
శంబులకును- పరమునీవై యున్నభావంబుగనుము- అనవిని
యాదేవియాత్మజుజూచి-వినుమో పరబ్రహ్మవేదాంతవేద్య-

✻ పంచకోశప్రభావప్రకరణము. ✻

పంచకోశంబులభావముల్ దెలియ- నంచితంబుగ దెలుపుమ
ననతండనియె-వినుమంబ యున్నంబువిఖ్యాతిబ్రహ్మ- మనిశ్రుతి
యందలియలరంగబడియె-కమలాప్తవార్షికకరములవలన
కమలంబులుదయించెఘనసస్యసమితి-వానయన్యౌషధుల
న్నమైయొప్పె-నాయన్నరసమె దేహంబయ్యెనిట్లు- అదియా
త్మయనికొందరంద్రుదృగ్దృశ్య- మదినశ్యమనినిగమాంతము
ల్ పలుక-గాన దేహంబాత్మగాదు భావింప-మానినియీప్రా
ణమయమాత్మయనుచు॥౫౪౦॥ పదరికొందరుమించిపలుకు
చుండుదురు-విదితంబుగా దానివిధము భావింప- నదినాత్మ
దేహంగమదియస్థిరంబు-నదియాత్మయనిచూచుటహాంబు
గాదు-యిలమనోమయకోశమాత్మయటంచు-చెలరేగికొం
దరుచెప్పుచుండుదురు-అదిసరిశయాత్మకంబదియణుమాత్ర

మదిచంచలముగల్గవాత్మ గాబోదు- అలఘువిజ్ఞానమయబ్ర
హ్మమగుచు-పలుమారుకొందరుపలుకుచుందురు॥ ౫౬౦॥
దానికివృత్తిసంతతమును గలుగు- గాననావృత్తియఖండప్ర
వాహ-రూపమానదియాత్మరూపంబు గాదు-కాపట్యరహి
తనికరంబు గావినుము- ఆనందమయకోశమట పంచమంబు-
దానికినభిమానియైనరమాయావి- పరగంగ సైంధవోపాధి
చేనతడు-కరమొప్పజగములుగల్పించునణచు- ధరశుద్ధసత్వ
ప్రధానమైనదియె-యీగవాందమాయనునిందీవరాక్షి॥ ౫౭౦
మాయావియరయబ్రహ్మ బనుయుక్తిపాయకకొందరుపలు
కుచుందురు-వనజాక్షియద్వైతవాదులమాట-కమనుతిం
పకమిథ్యయనితలంపుదురుయతడీశ్వరుండువిశ్వైకకారణు
డు-నతులితమాయావియైనదెట్లనిన-బూనిచెప్పెదనదిపొం
దుగాదెలియు-భూనభోమధ్యతో యదజలబిందు- మొగిస
దాంతబాహ్యమ్ములప్రతిఫలిత-మగుచున్నయిటువంటిఆ
కాశమటులు॥ ౫౮౦॥ అలఘుమహాప్రతిబింబాత్ముడైదనరి -వల
నొప్పగాను సర్వజ్ఞత్వముఖ్య-విలసితగుణగణాస్వతుడైనక
తన-నళినలోచనసగుణబ్రహ్మయనగ-నటయింపుచుండునా

నావిధంబులను-నటుగాననిర్గుణమనిచెప్పరాదు- మరిమరి
యనుసన్నమయకోశమమర- కరమధీనస్థూలకాయమై
యొప్పె-నవ్వలకోశత్రయంబుభావింప- నవ్వలసూక్ష్మాంగ
మింపొందనయ్యె॥ ౫౯౦॥ నలఘుపంచమకోశమయ్యెకారణ
ము-తలపమాయారూపృతనువయ్యెనిట్లు-యామాయనాత్మ
జ్ఞులందులేదంద్రు-వామాక్షి సంశయవారితంబుగను- యర
యనంతరంగంబునభస్థలమైన-సురుచిరంబాశ్రయశుద్ధవిజ్ఞా
న-పటిమచేనైశ్వర్యభావంబునొందు- నటభ్రాంతిచేగలిగిన
టువంటిమాయ-సకలాశ్రయబ్రహ్మసంవిత్తుచేత- నకలంక
ముగనష్టమౌక్షణంబునను-జవనిబుద్ధాబుద్ధజనులిందుగొంద-
రనువర్తింపకయుందురాయుక్తివినుము- అలరంగరజతంబు
లభిన్నధమణ- మునుగల్గియాభాసమౌనగలిగెనందు-తొలి
నండిభిన్నసత్తులుగావువిశ్వ- మోలకుపరబ్రహ్మమువిమొదు
వాడు-ధరణిలోనను వేదతత్వందుగాని-పరగమూఢు డట్లు
భావింపగలడె-యిటువలెనిశ్చయంబందెనీమనము-నిటులైన
విశ్వమేదితలంచిచూడ॥ ౬౦౦॥ మదిలోనతనకనుమానంబు
కొంత-కదిసియున్నందునకలిగెనవ్వేళ-జననియివ్వలపుచ్ఛ
బ్రహ్మమనంగ-ననవొందపంచకోశాతీతమయ్యె- నదిమొప

త్యంబన్నమనృతంబు వెలయు-నది యెనీవును నేనునఖిలవిశ్వం
బు-సచ్చిదానందాబ్ధిసంపూర్ణమగుచు- నెచ్చకతగ్గకనేక
మైయుండు-నదిమనంబందెతదన్యభావమున- విదితంబుగా
జూచివిశ్వంబుమరువు॥౬౨॥ నదియెట్లననినీసమాధానమ
తిని-మదమొప్పవినుమునేమొనసిచెప్పెదను-పసబూనివామ
గుల్భమునసాధార,వనజంబెపీడిస్చివామేతరంబు-వామాం
కతలమునవైపుగానిడిన-యామహానియ్యాముక్తాసనమయ్యె,
నియ్యాసనంబుననేకచిత్తమున- ధైర్యంబుతోనిల్చినిక్కించి
నడుము-దృష్టినాసాగ్రానతిరముగానుంచి- యష్టమదంబుల
యణచివిస్మటను-ఘటపటాదులమాయగాజూచియచట-ఘ
టితమైనదిసత్తుగాగనుంగొనుము-ఆసత్తువిస్ఫురణాకారమ
గుచు-భాసురచిత్తుగాప్రబలుట దెలిసి-రహిస్థూలసూక్ష్మకా
రణములవెలుగు-సహజవస్తువునేకసరణిగాగాంచి- యర
యననేకధాత్రండకోశముల-వరుసనావరణతత్వములనన్ని
టిని,సచ్చిదైక్యంబుగాసమరసింపఁజేయను-అస్తిభాతులచేతన
ణచివైచుచును॥౬౪॥ వస్తుమాత్రంబెల్లనారూపమనుచు-
నారూపమేస్వయంజ్యోతియేకమున- నారూఢిసరణిచేనా
త గాగనిన- నాయాత్మనాదిమధ్యాంతముల్దొలగి- వ్యా

యావిరహితమైనది భేదముడుగు-నప్పుడుఘనసచ్చిదానంద
పూర్ణ-మొప్పగానీవాదుముజ్జగంబులను-కరమర్థినపుడుజ
గద్వాసనముల-దొరకొనిమనమందుదోచినగాని-హాస్తిభా
తులచేతనాత్మగాగనుచు॥౬౫॥ నిస్తరంగంబైననీరధిమా
డ్కి-తెరగొప్పతర్వాతదీపంబుకరణి- సరవితోరాకానిసాక
రుపగిది-కలలేనినిద్దురగతినిభేదంబు-తొలగిసంపూర్ణమైతు
ర్యమానసుచు-నిర్వికల్పంబునిశ్చలత్వమున,సర్వమఖండమై
సత్యమైనిత్య-శుద్ధబుద్ధవిముక్తిసొంపొందిపరమ-సిద్ధాంతసిద్ధ
మైచెలగుచునుండు - నోయింబడుచట నేనుండినయపుడె॥
౬౬॥ నీయాత్మ నర్చించునిశ్చయంబుగను- వలనొప్ప దెలియ
గావలెననియాత్మ-నలరారనర్చించునట్టిచందంబు- క్రమము
గా దెలిపెనుతరంతదీపింప - నమలమానసమైనయా దేవ
హూతి- యలఘుత్వమైనముక్తాసనమందు- నలువొప్పగూ
ర్చుండినదుముక్కించి- మెడదృఢంబుగనిల్పి సహితాబ్జరిపు
ల-నడరగాగూర్చినాసాగ్రంబు జేర్చి-యనుపమసద్బోధయ
నువహ్నిలోను-జనియించినట్టివిజ్ఞానదీపంబు-కరమొప్పమ
తియనుకరమునబూని-చారవగాహృద్వీధిచొచ్చిశోధించి-

యచ్చటినాళంబులచ్చటిక్రమము - లచ్చటిచోద్యంబులరసి
చూచుచును-చెలువగుదేహపశ్చిమభాగమందు-నిలచివీణా
దండనిజమైతనర్చి-యొనరదీర్ఘాస్త్రీయునెళవుగానమరి-త
నూతరంబైబిసతంతుచందమున-సురుచిరంబైనసుషుమ్నాంబు
నంటి॥ ౬౮॥ కరమర్థితోనూర్ధ్వగమనంబుచేత-చెన్నల
రిననేరుశిఖరిపైజేరి- కన్నచోటనైబయల్కలయభావించి-
సొలవకప్పుడువెలిచూపులోజూపు-అలరారగాజూచియటు
రెండువిడచి-మహానియ్యతరమైనమధ్యలక్ష్యమున- సహజం
బుగానిల్పిసంతసమంది-నెళవుగానాత్రివేణీసంగమమున-చ
లనమొందకనిల్పిస్నానంబుజేసి- లాలితజ్ఞప్తికళాసూత్రమై
న-లీలనొందెడియాత్మలింగంబుగాంచి-యూర్మిలిధీపింపనర్చిం
పదలచి-పేర్మిగలిగినచతుష్పీఠమందుంచి-యమలితతత్వమ
స్యాదివాక్యములు-క్రమమొప్పమంత్రముల్గాస్మరింపుచును
ప్రణవంబనెడిగంటపట్టివాయించి-గణనంబుచేయకకామా
దులనెడి-ఘనవిఘ్నకారిరాక్షససమూహముల-మునుకొనిబ
లుదూరమునబారదోలి-క్షమతోపూర్వమాగురునికర్పిం
చు-కర్మనిర్మాల్యంబుకడపటద్రోచి-యలమటశమదమం
బనెడితోయమున-నలరునర్ఘ్యముపాద్యమాచమనంబు- నై

లువొప్పనొసగిస్నానంబుసేయించి-బలమైనసదుద్దృష్టిభావ
నయనెడి-పరిశుద్ధసాత్వికాంబరమద్ధరించి-యరుదుగాశక్తి
త్రయమునొనగూర్చి-తనరయజ్ఞోపవీతంబుగానిచ్చి- యను
పమసద్విద్యయనుగంధమలది-తనభూతదయనక్షతలుగాధ
రించి-సుగుణంబుచేగల్గుసుకృతవాసనలు-అనుపుష్పములుభ
క్తియనియెడుపూజ- మనమురంజిల్లసమ్మతముగాజేసి-రమ
ణియ్యమగునంతరంగచతుష్ట, యముధూపముగనిచ్చియఖి
లేంద్రియాది-క్రమమొప్పదీపాళిగాసమర్పించి- యమరిన
జనతత్వమగుసుధారసము-మనుకొనినైవేద్యముగసమర్పిం
చి-దనరారనానందతాంబూలమిచ్చి-యలరనాత్మప్రత్యయ
ప్రకాశమున॥ ౭౦॥ పరగసువర్ణపుష్పంబుగానిచ్చి-పంచ
భూతములప్రపంచమంతయును - పంచాళిగాసమర్పణ
మొప్పజేసియటచిత్తవిశ్రాంతియనుప్రదక్షిణము- పటుమ
దంబునజేసిబ్రహ్మైక్యమనెడి- ఘననమస్కారముతగ్గంత
తోజేసి-తనలోనిపరమాత్మతానుజూడగను-చూపురూపున
నంటిసూటిగానట్టి-చూపురూపైక్యమైనుస్థిరమైన- యాత్మ
లింగముతానైమెప్రకాశించు॥ ౭౧॥ ఆత్మానుభవమానంద

లరుచుసాక్షి-మననంబుమరచియున్నని జెందెనపుడు - మొన
యజ్ఞాతృజ్ఞానములుజ్ఞేయమందు - లీనంబులైయవివేకసం
పూర్ణ-ఘనసచ్చిదానందరూపమైనట్టి- నిర్వాణపదమందు
నిండియేకముగ-నిర్వికల్పంబుననిద్దురజెంది- తానుతానైకొం
తదడవుండిలేచి- మానినీమణిసతుల- మారునికనియె- జయస
ర్వభూతాత్మజయపరమాత్మ॥ ౭౪౦॥ జయచిన్మయాకారజ
య వేదసార-జయకలుషవిభంగజయమహాలింగ-జయసత్య
సంకల్పజయనిర్వికల్ప-నీకటాక్షంబుననిగుణమందె-ప్రాక
టంబుగనైక్యభావమొందితిని - ఆయాత్మలోపల నఖిలవి
శ్వంబు - మాయగామన్ననిమైనీడమాడ్కి - నదిసత్యము
న్న మహాద్వైతమందు - నుదితస్వతంతరమున్నదేతంత్రి,
వ్యావహారికమాత్మనంగీకరించి॥ ౭౫౦ ॥ వావిరిరెండనివ
చియింపవలసె- గురుతరంబుగపూజగొనెడవాడేడి- చిర
భక్తితోపూజసేయువాడేడి - సరవిపూజింపపూజాద్ర
వ్యమేది- యరయగావాఙ్మానసాతీతమగుచు - నలువొప్ప
నిన్నుధ్యానముసేయుటెట్లు - పొలుపొందగాసర్వ పూ
ర్ణమానిన్ను- చెలగియావాహనజేయుటయెట్లు, తలపస
ర్వమునకాధారమానీకు- విహితాసనంబుగావించుటయె

ట్లు॥ ౭౬౦॥ సహజమైస్వచ్ఛమైయుండెడినీకు- దనరారన
ర్ఘ్యపాద్యములిచ్చుటెట్లు- మునుకొనిపరిశుద్ధముగనుండు
నీకు- నలరనాచమనమపేక్షించుటయెట్లు - మలినంబులేకని
మ్మలతచేనెపుడు - వెలుగుచుండెడునీకువేరెతోయమున-
చెలువొప్పస్నానంబుచేయించుటెట్లు - కొమరొప్పవిశ్వా
ధికుడవైననీకు-నమరంగనొకవస్త్రమర్పించుటెట్లు- మొన
సినకులగోత్రములులేనినీకు॥ ౭౭౦॥ దనరయజ్ఞోపవీతము
లిచ్చుటెట్లు - పొలుపొందనవయవంబులులేనినీకువలనొప్ప
భూషణావళిదాల్చుటెట్లు-అనఘనిర్లిప్తుడవైయున్ననీకు-ము
రిసిపుష్పార్చనసేయుటయెట్లుసలలితంబుగసర్వజనుడవౌని
కు-నెలమితోధూపంబులిచ్చుటయెట్లు- వనజాప్తచంద్ర పా
వకులరూపముల-చనవొనరదీపమొసంగుటయెట్లు-పొసపా
రినిత్యతృప్తుడవైనీకు॥ ౭౮౦॥ వరుదుగానైవేద్యమర్పించుటె
ట్లు-మొనసిదానందముసజౌకుల నీకు- గొనకొనివిడెముము
కుల వసిచ్చుటెట్లు-మురువొప్పనాద్యంతములులేని నీకు- పరు
వడిమంత్రపుష్పమువొసగుటెట్లునిశితస్వప్రకాశుడవైన
నీకు-నొనరనీరాజనమొసగుటయేల- అనిశముతనువునై
యున్ననీకుమొనసిప్రదక్షిణంబును జేయుటెట్లువారకనడైబ

తవస్తువౌనీకు। ౭౯౦॥ చేరిప్రణామంబు జేయుబా రెవరుసా
రస్వతులకగోచరమైననిన్ను. ధీరత్వమొసగమతించుటయె
ట్లు-పోలుపొందఃశ్చిత్తముగనుండునదియె- నెలవుగానిన్ను
ధ్యానించుక్రమంబు-ఊరకనిషిద్ధియనుండుచందంబెభూరి
భక్తినినిన్నుబూజించువిధము-ఘననిశ్చలత్వంబుగలిగియుం
డినదె-యొనరప్రదక్షిణంబొనరించుసరణి-యలఘుసోహం
భావమందునిలిచినదె। ౮౦౦॥ చెలగిప్రణామంబుచేయుభా
వంబు-మరువనాత్మజ్ఞానముననేకనిష్ఠ-మరిసిసంకీర్తనములు
సేయురీతిపరిపూర్ణభావసంపదగలిగినదియు- సరమయి
నమంత్రజపముసేయుకరణి- యలరారనెపుడుకృత్యాకృ
త్యములను-తెలియకమరచుటేదివ్యశమంబు - సర్వమఖండ
మైచర్చింపరాని-నిర్వాణమొందుటేనీదర్శనంబు- యింతియె
కానిమహాబ్రహ్మమందు॥ ౮౧౦॥ వింతగాభావింపవేరేమిలే
దు - మతియున్నదనియన్నమాటకు-గనుపించు - మతిబో
వనదిబోవుమాయమాయగనె - యతులితబ్రహ్మమందా
కలంకంబు - సతమానెండవసంతకాలమున - నతులి
తంబగుచున్నయబ్బాప్రకరణి- వితతిప్రకాశింపవింతగానం
దు - చెదరెడినరుమరీచికజూచిజలము - కదలుచున్నది

గ్రోలగావలెననుచు- భ్రాంతిచేమృగములుపరువెత్తికొను
చు॥ ౮౨౦॥ నెంతదూరముజన్ననెదురుగాజలము- కదలిపో
వుచునుండుకైవడిగానె - మదికిదృగ్వ్యాపారమహిమలో
దోచు-గానిలేదనెడినికము-దోచబోదు- గానతద్భ్రాంతి
చేకడగానలేక-సుడివడితిరిగించుటీవిధంబుగను-కడగానరా
నియఖండాత్మకాంతి- యతిశయంబునదోచునఖిలప్రపంచ-
మదిసత్యమైయుండునట్లుండగనుక- జనులీప్రపంచముసత్య
మటంచు॥ ౮౩౦॥ గనుకంటభావించికడగానలేక- సతతంబు
నీప్రపంచమునిత్యమనుచు- నెంతకాలంబున్ననెదురుగాజల
ము- గనుపించుచుండునుగానియాలేమి- గనుపించదీకమల
కాండజూచినను-కావుననీకమలకాండచేపుట్టి-పోవుచుందు
రుముక్తిబొందుటలేక-ఘనతరసుజ్ఞానకాండలోసత్తు- గని
నధన్యులకుమోక్షంబుసిద్ధించు - పరగరజ్జువునందుఫణితో
లుతగలిగి। ౮౪౦॥ యరసిచూచినవెనుకనదిలేనిమాడ్కి-ప
రమాత్మయందీప్రపంచంబుమొదట - వెరవొప్పచుండునీ
విధముగానుండి- పావనసుజ్ఞానపటిమచేదాని- భావించి
చూచితేభగ్నమైపోవు - నిట్టిమిథ్యారూపమైనవిశ్వంబు-
పట్టుగానిరతమిబ్రహ్మంబునందు - నున్నదియనికొందరొ

నరభావింతు–రున్నదిసత్తైనను న్నదేజగము– తాను తానను
వానితలచినంతట నే॥౮౫౦॥ నేను నేనను వాడునీరసంబవ్యో-
నే నెవ్వడోయని నేనుభావించి- నేనుగాకటుమున్నె నేను తా
నవ్యో- నేను తానైక్యమైనిలిచిచూడగనే- నేను తాననరాని
నేను నేనైతి- లక్షీపీంవసలిలమేళవణమయియుండి- సలిలంబు
లోపడెసరిలవూకరణి- నాబ్రహ్మమేజీవుడనిపించిపిదప- నా
బ్రహ్మమును పొందియదియు తానవ్యో- మొనసిపరబ్రంహ
మున్నేనుగంటి॥౮౬౦॥ నన మాటలేభ్రాంతియది యెట్టులని
న- తనముఖంబెవడైనదర్పణమందు- కనిదర్పణముదీసికడనుం
చినవుడు- మును దానుదర్పణమునజూచుచున్న- తనప్రతిబిం
బంబుతనలోనగలయు- నలరంగ పరమాత్మడౌబుద్ధియందు-
చెలువొందప్రతిఫలించినతనుదాను- కనుచున్నతెరిబుద్ధికరి
గిపోవగునే- తనప్రతిబింబమయినవాడిరానుండు- జీవుండు
తనయందుజెందుచేకాని॥౮౭౦॥ జీవుడుతన్నుజూచిననెం
దుగలదు- ముఖదర్పణంబులో మొనసిబింబింప- ముఖము
తానకచూచి ముదమందుగాని - ముఖమునకైవడిసద్దమున
గానబడును- ముఖముసత్యంబయినముఖముకన్గొనునె - య
లబుద్ధిజూచునాబ్రంహంబటంచు - పలికినజడమదిభావిం

పలేదు- గనులద్దమునుజూచుగానిశుద్ధంబు - కనులనుజూచు
టెకరిడనైనగలదే- ఖిలముకురములేకనయ్యాత్మ యుగము
౮౮౦॥ వెలయగాదనుదాన వీక్షింపగలదే- కనదోయి తను
దానుగనిసంతసింప- దనరనద్దంబు సాధనముగానుండు- నా
రీతిపరమాత్ముడాత్మప్రకాశ- మారూఢిగాజూడనమరునీబు
ద్ధియలరారసాధనమైయుండుగాని- యగుచుభావాతీతమై
నబ్రంహమును- గనెడిసాధనమెందుగలగదెన్నటికి- గను
చుండునదెసాక్షిగా సంతసంబు - పరిపూర్ణతరమగుబ్ర
హ్మైక్యమునకు॥౮౯౦॥ తెరగొప్పమరియొకరిదిఉరిపోవ
లెనే- యులహనవిద్యాదులనెడియుపాధు- లలరారనశియిం
చునాక్షణమందె- యుండెడిచేతనైయుండుపూర్ణముగ-
నుండెడిబ్రంహమందూరకేకలయు సరవితోనందునుసాదృ
శ్యమొకటి- వెరవొప్పగానేనువిన్నవించెదను ఘటముభిన్నం
బైనఘటపటాకాశ - మతమతాకాశమందుండునుగలసి
యామఠంబణగినయామఠాకాశ॥౯౦౦॥ మామఠాకాశమం
దుండియుకలయునారీతిగానెయిట్లయినపిండాండ- కారణ
విద్యదగ్ధంబుకాగానె- సౌరదిగాకుండినచోటనెయుండి- స
రగునజీవుడీశ్వరుని లోగలయు - నారీతిగానలఘుతర

శుభకాండ-కారణమగుమాయక్రమమదేమంటె- కర్పూరం
బునుగాల్పకడపటదానా- నాకాశమందెలయంబందిపోవు-
నాకరణినవిద్యచేతి వేగకాల్చి॥ ౧౦॥ యాలవిద్యతుదకుమహా
బ్రంహామండి- వెలిగిలయంబొందివేరుతా లేక-గానగునావి
ద్యగలిగినయతఁడె-పూని ప్రపంచబుద్ధిబొందు లేదు-యం
తటయిదిమిథ్యయైనరానియెరుకవింతయొకటి లేక వెలుగు
చునుండు- నటువంటిబ్రహ్మమేనైతికలంక-మీటమీదజనియిం
పదదినిశ్చయంబుబట్టబైటనె మోక్షపదమిట్లు వెలుగు-నెట్టు
కన్గొనరందరీ బంహావిద్య॥ ౨౦॥ అప్పుడొకపిలుండునవ్వస
తట్పృషను- దేవహూతినిజాచిధీమంతుడైపలికె- జననిబహుకృ
తజన్మసంసారమహిమ - ఘనతరమయియుండెగనుకశీ
ఘ్రమున-పరమనిగుణపరబ్రహ్మైక్యభావ- మగుదుగాబొం
దితివంతియేకాని- యందరికిదిలభ్యమయినప్రపంచ - మెం
దుండునటమీదయిందీవరాక్షి- నలువొప్పనెప్పుడున్నదిలేని
దనుచు- కలుమాడికలేనిదెకలిగినదనుచు॥ ౩౦॥ బలము
గాభావించుప్రాకృతజనము - వలననిశ్చయంబట్టువతిఘంపు
చుండు - వానరంగవారులేకుండినమూఁ - కునికియొక్క
డలేకయుండుబెపోవు ఘనమయినమ యయొకటిడికైనని

జము-భావింపనీకథప్రబలమయియుండు- దానికియుక్తమా
త్మజ్ఞానవిద్య-గానతద్విద్యతప్పకగుప్తముగుచు వరపతివ్రతరీ
తివతిఘంపుచుండు- కర్మమొప్పుచుకర్మకాండాదులెల్ల- సా
మాన్యగణికాళిసరణినటించు- కామయుక్తులకుభోగముల
నొసంగు-వాభోగములరోసినటువంటిఘనులకు- చేభగ్న
మగుదానిచిత్రమంతయును- అటమీద తావాత్మనసెడునిశ్చ
యము-దిటవుగాగలుగుసందేహంబుదొలగునంతటపరిపూ
ణమయితానె వెలుగు- నింతంతకీకమణమెరుగంగరాదు-
సులభంబుగలుగునీసుజ్ఞానవిద్య- సులభకాతిన్యవిస్ఫురణమె
ట్లనిన॥ ౪౦॥ నేను నేనని చింతింపంచిన దొరుక- నేననసులభమా
నెరిగహంకృతి-నేననకరినమానిశ్చయమియదు-గానసీబం
నమోక్షంబులు రెండు- వలవొప్పగలవవివరియింపవలనె-
వలకంటగనిశ్చయంబుభావించి- యాబంధమోక్షంబులన
భ్రిమల్గాని-యాబంధమోక్షంబులాత్మకెకటిడిన-నిత్యము
క్తుండాతనిగుణముండనెచే - సత్యమూహించినసంకల్పమే
ది॥ ౬౦॥ ప్రాకటముగనిట్టిభావనిశ్చయము- నీకులభ్యంబ
య్యెనేకన్నతల్లి-యురవుగమరియునింకెన్నిచెప్పినను-నిరుప
మానందమయినిశ్చలమొకటి-పరగనీనిశ్చయభావంబుచే -

నరలేకపరమాత్మననుచుభావించు-భానుప్రకాశనుంబర మె
ల్లనిండి-పూనియుండియనుతద్భ్వారిస తాఁకాంతి- స్ఫటము
గాగనరాకభూవృక్షశైల- ఘటపటాద్యాకారమందులవె
లుగు॥౯౭౦॥ కరణిపరాత్ముడాకసమునసుండికిరణాదులంద
ప్రకాశింపుచుండు-సంతతంబీరహస్యముభావమందు- చిం
తింపుచుండుసుస్థిరతరంబుగను-యిలభానడస్త్రాదికరిగినవే
ళ-కళలచేవెలుగుతక్కకజాలమెల్ల- నమరనాతనియందున
ణగినమాటిక-నమనసక మునననగునావిశ్వమెల్ల- గనుకనీ
యమనసక-ఘనతరాభ్యాసమునసీవుపరిపూర్ణముగనిండి
యుండు॥౯౮౦॥ మానసయగువెంగమాంబికారచిత- మైన
ట్టిరాజయోగామృతసార-మం దెన్నగాతృతీయప్రకరణంబు
పొందుగాతరికొండపురిధాముడైన- వీరనృసింహుండువెల
యనైకొనియె-ధారుణినాచంద్రతారార్కముగను॥౯౮౬॥

రా జ యో గ సా ర ము.

స ం పూ ర ్ణ ము.

END OF
TITLE